# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 236 | జూన్ 27, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి
## సోనియాగాంధీ ఫోన్

- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఢిల్లీ అధిష్ఠానం నుంచి ఫోన్ కాల్
- వెంటనే ఢిల్లీకి రావాల్సిందిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఏఐసీసీ నుంచి పిలుపు
- జీవన్ రెడ్డిని ఢిల్లీకి తీసుకురావాల్సిందిగా విప్ అడ్లూరి లక్ష్మణ్‌ను కాంగ్రెస్ పెద్దలు ఆదేశం

హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను పార్టీలో చేకూర్చుకోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఢిల్లీ అధిష్ఠానం నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఏకంగా పార్టీ అగ్ర నాయకురాలే ఆయనకు ఫోన్

# వికటిస్తున్న ఆపరేషన్ ఆకర్ష్

- కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనుకుంటున్నారో.. భారత రాష్ట్ర సమితిని బలహీనం చేయాలనుకుంటున్నారో కానీ చాలా దూకుడుగా వెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు సైలెంట్ ఆపరేషన్స్‌కు తెర లేపారు
- కేసీఆర్ కు అత్యంత సన్నిహితులుగా పేరు పడిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల సంజయ్ కుమార్‌లకు మూడో కంటికి తెలియకుండా కండువా కప్పేశారు.
- రాత్రికి రాత్రి కాంగ్రెస్ పార్టీ నేతలుగా మార్చేస్తే.. తామేం చేయాలని మథనపడుతున్న ఆయా నియోజకవర్గాల క్యాడర్లు



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనుకుంటున్నారో.. భారత రాష్ట్ర సమితిని బలహీనం చేయాలనుకుంటున్నారో కానీ పీసీసీ చీఫ్ కమ్ సీఎం రేవంత్ రెడ్డి చాలా దూకుడుగా వెళ్తున్నారు. కాంగ్రెస్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు సైలెంట్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్నారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితులుగా పేరు పడిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల సంజయ్ కుమార్‌లకు మూడో కంటికి తెలియకుండా కండువా కప్పేశారు. వారు పార్టీలో చేరిన తర్వాతే విషయం బయటకు తెలిసింది. ఇది బీఆర్ఎస్ నేతలకే కాదు కాంగ్రెస్ నేతలకు కూడా షాక్‌గా మారింది. ఇప్పటి వరకూ తాము ఎవరిపై పోరాడామో వారిని తీసుకొచ్చి రాత్రికి రాత్రి కాంగ్రెస్ పార్టీ నేతలుగా మార్చేస్తే.. తామేం చేయాలని ఆయా నియోజకవర్గాల క్యాడర్లు మథనపడుతున్నారు. పదేళ్లుగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై పోరాడానని .


# వారంలో కొత్త బాస్?

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మారుస్తా రంటూ కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం
- స్టేట్ ప్రెసిడెంట్ బాధ్యతలు ఎవరనే అంశంపై తీవ్ర ఉత్కంఠ
- హైకమాండ్ ఎవరికి చాన్స్ ఇవ్వనుందనేది హాట్ టాపిక్
- టీ బీజేపీ కొత్త ప్రెసిడెంట్ పోస్టు కోసం ఎవరికి వారుగా పలువురు నేతలు ప్రయత్నాలు



హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మారుస్తా రంటూ కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. స్టే ట్ ప్రెసిడెంట్ బాధ్యతలు ఎవరనే అంశంపై తీవ్ర ఉత్కంఠ నె లకొంది. అయితే ఈ సస్పెన్స్‌కు మరో వారంలో బ్రేక్ పడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. హైకమాండ్ ఎవరికి చాన్స్ ఇవ్వనుందనేది హాట్ టాపిక్‌గా మారింది. ఆది నుంచి మల్కాజిగి రి ఎంపీ ఈటల రాజేందర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.తెలంగాణలో 8 స్థానాల్లో కాషాయ పార్టీ గెలుపొందడంతో హైకమాండ్ ఇద్దరిని కేంద్ర మంత్రులను చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డికి బొగ్గు, గనుల శాఖను కేటాయించింది. బండి సంయ్‌ని కేంద్ర హోంశాఖ సహాయ మం త్రిగా నియమించింది. కేంద్ర మంత్రిగా నియమిం చడంతో పాటు కిషన్ రెడ్డిని జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జిగా సై తం ఇటీవలే నియమించింది. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన దాదాపు 20 రోజుల వరకు తెలంగాణకు వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ మూడు వారాలు టైం గ్యాప్ ఉండటంతో పార్టీ వ్యవహారాలకు ఇబ్బందిగా మారే చాన్స్ ఉందని సమాచారం.టీ బీజేపీ



## దోడాలో ఎన్‌కౌంటర్

- భద్రతా బలగాల కాల్పుల్లో టెర్రరిస్టు హతం
- ఒక చైనా హ్యాండ్ గ్రనేడ్‌ను స్వాధీనం
- ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్‌లో భాగంగా దోడా జిల్లాలోని ఎన్‌కౌంటర్
- ఉగ్రవాదుల కదలికలపై నిఘా కోసం రంగంలోకి ఆర్మీ హెలికాప్టర్

## రోడ్ల అభివృద్ధికి నిధుల విడుదల చేయండి



- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం
- భేటీలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు
- రాష్ట్ర రహదారులపై సుదీర్ఘ చర్చ
- ఫ్లైఓవర్ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు సహా పలు ప్రాజెక్టులపై చర్చ

ఢిల్లీ

రీజనల్ రింగ్ రోడ్డుపై తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఈరోజు (బుధవారం) సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన అంశాలను మీడియాకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన రోడ్ల నెట్‌వర్క్‌కు కావాల్సిన అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ పైన

# మోడీ VS సంఘ్

- వేగంగా మారుతున్న జాతీయ రాజకీయాలు
- బీజేపీకి క్లీన్ మెజారిటీ రాకపోవడం, ప్రభుత్వ ఏర్పాటులో మిత్ర పక్షాలపై ఆధార పడటంతో అడుగడుగునా ప్రధాని మోదీకి సవాళ్లు
- గతంలో మోదీని గ్లోబల్ లీడర్‌గా ప్రమోట్ చేసిన ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలే ఆయనకు ఇప్పుడు ఇబ్బందికరంగా మారుతున్నారని విశ్లేషకుల అభిప్రాయం
- అమిత్ షా ఎన్డీఏ 3.0లో అలాంటి పరిస్థితి లేదు. ప్రభుత్వ నిర్ణయాలే కాదు..
- పార్టీలో కూడా ప్రధాని మాట ఏకపక్షంగా జరిగే అవకాశం లేదు.

3లో

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జాతీయ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. బీజేపీకి క్లీన్ మెజారిటీ రాకపోవడం, ప్రభుత్వ ఏర్పాటులో మిత్ర పక్షాలపై ఆధార పడటంతో అడుగడుగునా ప్రధాని మోదీకి సవాళ్ల ఎదురవుతున్నాయి. గతంలో మోదీని గ్లోబల్ లీడర్‌గా ప్రమోట్ చేసిన ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలే ఆయనకు ఇప్పుడు ఇబ్బందికరంగా మారుతున్నారన్న వార్తలు పెరుగుతున్నాయి. గతంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్న మోదీ, అమిత్ షా ఎన్డీఏ 3.0లో అలాంటి పరిస్థితి లేదు. ప్రభుత్వ నిర్ణయాలే కాదు.. పార్టీలో కూడా ప్రధాని మాట ఏకపక్షంగా జరిగే అవకాశం లేదు.ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డానే మోడీ తన కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకున్నారు. దీంతో.. బీజేపీ కొత్త సారథిని ఎన్నుకునే పనిలో పడింది. ఈ విషయంలోనే మోదీ, ఆర్ఎస్ఎస్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోందనే ప్రచారం ఢిల్లీ వర్గాల్లో నడుస్తోంది.



# మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: జూన్ 26న ప్రపంచ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా దినోత్సవాన్ని పోలీస్, జిల్లా సంక్షేమ దాఖలు సంయుక్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోక్ నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలను ఒక్కసారి వాడి చూద్దామని ఒక్కసారి వాడటం వల్ల బానిస అయిపోనని అనుకొని మొదటిసారి వాడతారన్నారు. ఆ ఒక్కసారి అని చేసిన మొదటి తప్పుకే యువత కాలక్రమేణా బానిసలై తన జీవితం తో పాటు తనపై ఆధార పడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు ఛిద్రం అయిపోతాయని పేర్కొన్నారు. అందుకే యువత ఆ ఒక్కసారి కూడా సిగరెట్, గుట్కా, పాన్ మసాలా, గంజాయి వంటి వాటి జోలికి పోవద్దని పిలుపునిచ్చారు. యువత గొప్ప కలలు కానీ వాటి సాకారానికి పాటు పడాలని కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడైనా మత్తు పదార్థాలు వాడినట్లు తెలిసిన, ఉత్పత్తి చేసిన పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు .

జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వాడకం నుండి దూరంగా ఉండాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా చెడు అలవాట్లకు గురి కావద్దన్నారు. ఎవరైనా తమ ఇంట్లో కాని స్నేహితులు కానీ చెడు అలవాట్లకు గురి అవుతుంటే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. యువత తమ భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రుల జీవితాల్లో పెను విషాదాన్ని నింపుతాయి అనే నిజాన్ని మరచిపోవద్దని హితవు పలికారు. మాదక ద్రవ్యాల ఫ్రీ జిల్లాగా వనపర్తి నీ తీర్చిదిద్దాలని తద్వారా రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగినది మన భారత దేశమని అందువల్ల యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు యువత చేతుల్లో ఉందన్నారు. అందుకే యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి తప్ప ఎప్పటికీ మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని సూచించారు. అంతకు ముందు జిల్లా సాంస్కృతిక శాఖ కళాకారులు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను తమ పాటల రూపంలో వినిపించి ఆకట్టుకున్నారు. అనంతరం బాలుర కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు సాగిన విద్యార్థుల భారీ ర్యాలిని కలెక్టర్, ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు.

అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు ఎస్పీ తేజావ రామదాసు, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ, ఇతర జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వెల్దండ ఎస్సై రవి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 26): నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల ఎస్సై రవి 50,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల ప్రకారం కల్వకుర్తి తిలక్ నగర్ కు చెందిన వెంకటేష్ ఇంట్లో ఈనెల 17న జిలెటిన్ స్టిక్స్ పట్టుకున్న పోలీసులు కేసు నమోదు కాకుండా ఉండేందుకు 50,000 రూపాయలు ఇస్తే కేసు నమోదు చేయనని ఎస్సై రవి డిమాండ్ చేశారు. అంబులెన్స్ డ్రైవర్ కు 50,000 ఇస్తుండగా ఎసిబి డిఎస్పి కృష్ణ గౌడ్ వల్ల పని పట్టుకున్నారు అదే సమయంలో పోలీస్ స్టేషన్ లోనే ఉన్న ఎస్ఐ రవిని అరెస్టు చేసినట్లు సమాచారం.


## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహించిన ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 26): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సర్జికల్ మెగా క్యాంపు లో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో మెగా క్యాంపులో రిజిస్టర్ నమోదు చేసుకున్న మహిళలకు ట్యుబెక్ట్యమి.డెలివరి,గర్భ సంచి,హెర్నియలకు సంబంధించిన ఆపరేషన్ నిర్వహించారు ఈ ఆపరేషన్లలో వైద్య బృందం చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యే తో పాటు డా.మహేష్ , డా.హరిత , ఇతర వైద్య బృందం పాల్గొన్నారు.

## మరణించిన బిఆర్ఎస్ కార్యకర్త పరుశరములు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ చెక్కును అందజేసిన

**– ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



దుబ్బాక:జూన్26,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ఆకారం గ్రామానికి చెందిన దండబోయిన పరుశరములు ఇటీవలే ప్రమాదంలో మరణించారు.మరణించిన పరుశరములు కి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్న0దున వారి కుటుంబ సభ్యులకు బుధవారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా 2,00,000 రూపాయల ఇన్సూరెన్స్ చెక్ ను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ కట్టుతూ ఎంతో అండగా ఉంటూ ప్రతి కుటుంబానికి భరోసా గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాస నాగభూషణం,తాజా మాజీ ఎంపీటీసీ పోలబోయిన లక్ష్మీ నారాగౌడ్ ,జడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్,కౌన్సిలర్ బంగారయ్య,బిఆర్ఎస్ నాయకులు రొట్టె రాజమౌళి,గన్నె భూమిరెడ్డి,అధికం బాలకిషన్ గౌడ్,ఎంగారి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 26: మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో సుతారి స్వామి ( 50 ) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మరణించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన స్వామి మరణ వార్త తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు వెంకు గారి రాజిరెడ్డి మృతుని కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ శ్రీనివాస్, హనుమన్ల కింది స్వామి, నాగయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా సాహూ150వ జయంతి

- **రిజర్వేషన్ల పితామహుడు సాహు .**
- **బడుగుల కోసం బడులను ఏర్పాటు చేసిన భగవంతుడు సాహూ**
- **దేశంలో మొదటి రిజర్వేషన్లు ఇచ్చిన మహారాజు సాహు**
- **సంఘసంస్కర్త సాహుమహారాజ్**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: బుధవారంరోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఛత్రపతి సాహు మహారాజ్ 150 వ జయంతి నీ టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ రిజర్వేషన్ల పితామహుడు భారత సామాజిక ప్రజాస్వామ్య మూలస్తంభం చత్రపతి వీర శివాజీ మునిమనుమడు ఛత్రపతి సాహు మహారాజ్ మొట్టమొదటిసారిగా కొల్హాపూర్ సంస్థానం లో రిజర్వేషన్ ప్రవేశపెట్టిన సాహుమహారాజ్ సామాన్య ప్రజల కోసం జమిందార్ విధానాన్ని పరిత్యజించిన ఛత్రపతి నిమ్నకులాల హక్కుల కోసం తన సంస్థానంలో 1909వ సంవత్సరంలో రిజర్వేషన్ ప్రవేశపెట్టిన ఆదర్శప్రాయుడు తన పాలను బలహీనవర్గాల కోసం ఆర్థిక వైద్య విద్య వ్యవసాయం రంగాల అన్నింటిలోనూ విప్లవాత్మకమైన చట్టాలను తీసుకు వచ్చిన సంఘసంస్కర్త భారతదేశ చరిత్రలో దళితుల విముక్తి కోసం సైద్ధాంతికంగా పాలనాపరంగా మహాత్మ జ్యోతిరావు పూలే చత్రపతి వీర శివాజీ భవిష్యత్తు భారతానికి సామాజిక న్యాయ ప్రజాస్వామిక తాత్విక పునాదులను ఏర్పాటు చేసిన ధీరుడు ఛత్రపతి సాహు మహారాజ్ బ్రాహ్మణీయ వ్యవస్థ ఉన్నంతకాలంఈ రాజ్యంలో దళిత బహుజన వర్గాల అభివృద్ధి చెందడం సాధ్యంకాదని కంకణం కట్టుకొని తన రాజ్యంలో మొట్టమొదటిసారిగా జనాభా దామాషా ప్రకారం దళిత బహుజన వర్గాలకు 50% రిజర్వేషన్ విదానాన్ని ప్రవేశపెట్టిన రిజర్వేషన్ పితామహుడు సాహు మహారాజ్ తన రాజ్యంలో బ్రాహ్మణ ఆధిపత్యాన్ని సహించలేని సాహూ తన ప్రైవేట్ సెక్రటరీ ఉద్యోగానికి ఒక జైనుడిని ఎంపిక చేశారు అణగారిన వర్గాల కు స్కూల్ హాస్టల్ విద్యను ప్రారంభించి జ్ఞానాన్ని ప్రసాదించిన ఉన్నతమైన వ్యక్తి ఛత్రపతి సాహుమహారాజ్ సత్యశోధక్ సమాజ్ పద్ధతిలో విద్యను అందించడానికి జైన హాస్టలు, వీరశైవ లింగాయత్ హాస్టల్స్, అంటరాని కులాలకు హాస్టల్ మరియు దర్జీ నేత కులస్తులకు నాందేవ్ హాస్టల్ విశ్వకర్మ లకుసోనార్ హాస్టల్ నిర్మించి అన్ని కులాల మతాల విద్యార్థులందరికీ ప్రతి గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందించి ఈ దేశంలో ఉన్న నిమ్నకులాల బలహీన వర్గాలకు విద్యను అందించిన మహోన్నత వ్యక్తి ఛత్రపతి సాహు మహారాజ్ . 1909 వ సంవత్సరము దేశ చరిత్రలో ఒక చారిత్రాత్మక దినం సాహుమహారాజ్ ప్రభుత్వం ఎవరి జనాభా ఎంతో వారికి కొంత వాటా కల్పించి దేశ రాజు తన రాజ్యంలో 50శాతం రిజర్వేషన్లు ప్రకటించిన మహోన్నత వ్యక్తి చత్రపతి సాహు మహారాజ్, సంగీత సాహిత్య నాట్య గేయాలకు ప్రోత్సహించాడు

1919లో సెప్టెంబరు లో అంటరానితనం నేరమని సాహెూ ప్రభుత్వం ప్రకటించింది కులాంతర మతాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ 1909 జూలై 12 చట్టం చేశాడు జోగిని వ్యవస్థ ,దేవదాసి వ్యవస్థ ను రూపుమాపి కులాంతర మతాంతర వివాహాలను నిర్వహించినటువంటి ఆదర్శ పాడ్ సాహు . బాబాసాహెబ్ అంబేద్కర్ ఎదుగుదలకు సాహూ ఆర్థిక సహాయం అందించాడు పత్రిక నిర్వహించడానికి ఆర్థికంగా తోడ్పడ్డాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విదేశాల్లో చదవడానికి ఆర్థికంగా సహాయం చేసిన దానకర్ణుడు ఛత్రపతి సాహు మహారాజ్ అందరూ చదవాలి అందరూ ఎదగాలి మన రాజ్యాన్ని మనమే ఏలాలి అందుకోసం దళిత బహుజనులు అందరూ కూడా మహనీయుల అడుగుజాడలో రావలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజచారి కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ. ముస్లిం మైనారిటీ జిల్లా నాయకులు బాలేమీయ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గంధం గట్టయ్య విద్యార్థులుమొదలగువారు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా 12వ వార్డు కౌన్సిలర్ జన్మదిన వేడుకలు

**– కుటుంబ సమేతంగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కౌన్సిలర్ సతీష్ గౌడ్**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్ 26: చేర్యాల మున్సిపల్ 12వార్డు కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ 43వ జన్మదిన వేడుకలను చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చేర్యాల మున్సిపాలిటీ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో హాజరయ్యారు. సతీష్ గౌడ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు తీసుకొచ్చిన కేక్‌లను కట్ చేయించి పంచిపెట్టారు.అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు చేర్యాల మున్సిపాలిటీలోని ఆంజనేయ స్వామి ఆలయంలో తమ జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా సతీష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు, సామాజిక మాధ్యమాల ద్వారా సతీష్ గౌడ్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ అయన కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..12వార్డు ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ తమ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సతీష్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అలాగే ప్రజల దీవెనలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటున్నామని తెలిపారు.

## విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ పంపిణీ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,26 : కోరుట్ల పట్టణంలోని ఎస్కాని గుట్ట, హనుమాన్ నగర్ 23,వ వార్డు బిజెపి నాయకులు, సామాజిక సేవకులు చెట్టిపెల్లి ఓం ప్రకాశ్, 155 బూత్ బిజెపి అధ్యక్షురాలు మమత దంపతుల కుమార్తె చెట్టిపెల్లి నందిని జన్మదిన సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

## మెట్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,26 : తెలంగాణ ఉన్నత విద్యా శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున "మిషన్ పరివర్తన" ద్వారా మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్ర శేఖర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగానికి యువత బానిస కావద్దని పిలునిచ్చారు. గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వేంకయ్య ఆధ్వర్యములో "గంజాయిని సమూలంగా నిర్మూలిద్దాం – ఆదర్శ సమాజాన్ని నిర్మిద్దాం" అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. మత్తు పదార్థాలను నివారించాలని, గ్రామాల్లో, పట్టణాల్లో మత్తు పదార్థాల అమ్మకాలను పూర్తిగా నిషేధించాలని, అందు కోసం ప్రభుత్వం కఠినంగా వ్యవరించాలని పేర్కొంటూ "మిషన్ పరివర్తన" ద్వారా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం అధికారి, అర్థశాస్త్రం సహాయ ఆచార్యులు కే.వేంకయ్య, ఉపన్యాసకులు గట్టయ్య, మధు బాబు, లావణ్య, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ, విద్యార్థులకు అవగాహన.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 26: అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నుండి రాందాస్ చౌరస్తా వరకు.ర్యాలీ నిర్వహణ జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మీ శారద,సిహెచ్ జితేందర్ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి జిల్లా ఎస్పీ,బాలస్వామి,అడిషనల్ ఎస్పీ మహేందర్,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ,జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రగౌడ్, జిల్లా అధికారులు,వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, బాల బాలికలు,తో చేపట్టిన ర్యాలీను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా రాందాస్ చౌరస్తాలోమానవహారం నిర్వహించి డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు.మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సంతకాలు సేకరణ నిర్వహించడం జరిగింది.అనంతరం మెదక్ పట్టణంలో గీతా హై స్కూల్ నందు మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా " సాక్ష్యం స్పష్టంగా ఉంది... నివారణ పెట్టుబడి" అనే అంశం పై జరిగిన సమావేశంలో ప్రసంగించిన కలెక్టర్. జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి లక్ష్మీ శారద, సిహెచ్ జితేందర్ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి ,జిల్లా ఎస్పీ,బాలస్వామి, అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

## మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ ను ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 26: బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల. రాజేందర్ ని ఢిల్లీ లో బిజెపి మెదక్ నియోజక వర్గం ఇన్చార్జి, నిజాంపేట్ జెడ్పిటిసి సభ్యుడు పంజ.విజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా ఈటెల.రాజేందర్ ని కలిసి శుభాభినందనలు తెలిపారు. మెదక్ నియోజక వర్గంలో పార్టీ గురించి మాట్లాడుతూ, రాష్ట్రంలో బిజెపిని అధికారం లోకి తీసుకురావాలని, మెదక్ లో పార్టీ నీ మరింత బలోపేతం చేయాలని,పార్టీకార్యకర్తలు,నాయకుల తో అటు ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని ఎంపీ ఈటెల.రాజేందర్ విజయ్కుమార్ తో ప్రత్యేకంగా కలిసి మాట్లాడటం జరిగింది. వారితో బిజెపి సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, భరత్ కుమార్ లు ఉన్నారు.

## మాదకద్రవ్యాల నివారణ పై జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆధ్వర్యంలో ర్యాలీ.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 26):ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ సంతోష్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల విషయంలో ఎలాంటి సమాచారం తెలిసిన తమకు తెలియజేయాలని అన్నారు గురించి సమాచారం తెలిస్తే 14446 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని ప్రజలకు యువతకు సూచించారు. అనంతరం యువతతో ఆంటీ డ్రగ్ నిషేధంపై ప్రమాణం చేయించారు. డీఎస్పీ శ్రీనివాస ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో వివిధ విభాగం చెందిన అధికారులు అందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు నాగర్కర్నూల్ జిల్లా ఎస్పీ ఏ డి డి ఎల్ఎస్పిసిహెచ్ రామేశ్వర్ ఏ ఆర్ ఏ డి డి ఎల్ ఎస్ పి టి భరత్ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ గాయత్రి తో పాటు దాదాపు 200 మంది పోలీసులు పాల్గొన్నారు

## ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా పోలీసుల అవగాహన ర్యాలీ.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 26): ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో డీఎస్పీ, సిఐ,ఎస్ఐ లతోపాటు పోలీసులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం లింగాల చౌరస్తాలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడటం నేరమని యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల విషయంలో ఎలాంటి సమాచారం తెలిసిన పోలీసులకు తెలియజేయాలని అన్నారు. సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 14446 ఫోన్ చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల వాడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అనంతరం మాదల ద్రవ్యాలకు దూరంగా ఉ ంటామని యువతతో ప్రజలతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, ప్రజలు, యువత పద్ధతిని పాల్గొన్నారు

## పాల శీతలీకరణ కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజు గారి 150 వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 26: భారత్ ముక్తి మోర్చా రాష్ట్రం ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ భారతదేశంలో బ్రాహ్మణులు రాసిన “మనుధర్మశాస్త్రం” ఈదేశంలోని మెజారిటీ ప్రజలను శూద్రులుగా, అతిశూద్రులుగా, అంటరానివారిగా ముద్రవేసి దేశంలో సగభాగం వున్న స్త్రీలను బానిసలు చేసి విద్య, వైద్యం, ఉద్యోగం, అధికారంతో పాటు కనీస మానవ హక్కులన్నింటిని నిషేధించింది. వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థను తయారుచేసి ఈ సమాజాన్ని 6748 కులాలుగా విభజించింది. ఇలాంటి పరిస్థితిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ మరియు మహాత్మా పూలే వారసునిగా అవతరించి మహారాష్ట్రలోని కొల్హాపూర్ సంస్థానంలో మొట్టమొదటిసారిగా ఘణతంత్ర ప్రజాస్వామిక వ్యవస్థకు, ప్రాతినిధ్య భాగస్వామ్యానికి చట్టం చేసి పునాదులు వేసిన మహామహుడు ఛత్రపత సాహూజి మహార 1901లోనే జైన వసతి గృహం, విక్టోరియా మరియు మరాఠా వసథిగృహాలను ఏర్పాటు చేశారు 1906లో మహ్మదీయ వసథిగృహం 1907లో వీరశైవ లింగాయత్ వసథిగృహం1908లో దర్జి మరియు వెనుకబడిన కులాలకు నాందేవ్ వసథి గృహాలను ఏర్పాటు చేశారు ప్రతి గ్రామంలో అంటరాని కులాలకు శూద్ర అతిశూద్ర కులాలకు మరియు అన్ని మతాలకు అతీతంగా ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేశారు అన్ని వర్గాల ప్రజలకు విద్య నేర్పించాడు, పక్క పాఠశాలల భవనాలను నిర్మించాడు., ముస్లింలకు వారి మాతృభాషలో విద్యాభ్యాసం చెప్పించాడు. 1918లో పటేల్ – పట్వారీ(కులకర్ణి) వ్యవస్థను రద్దు చేసిన ఘనుడు రాజర్షి ఛత్రపతి సాహు మహారాజ్ జులైబి26బి1902లోనే మొట్టమొదటి సారిగా బిదేశబిప్రజలకుబి50శాతంబిరిజర్వేషన్ లు అమలు చేసి భారత సామాజిక చరిత్రలో చరిత్రను సృష్టించాడు 26వ తేదిని మనం దేశవ్యాప్తంగా రిజర్వేషన్‌బిడేగా నిర్వహిస్తున్నాము.

మనువాద బ్రాహ్మన రాజ్యాంగం మనుస్మృతి మన ప్రజలకు విద్యా , ఉద్యోగ మరియు అధికారంలో భాగస్వామ్యం నిరాకరించింది కాని ఛత్రపతి సాహుమహారాజ్ మాత్రం తన కొల్హాపూర్ సంస్థానంలో అన్ని పీడిత కులాలకు అంటరాని కులాలకు తమతమ జనాభా దామాషా ప్రకారం విద్యా,ఉద్యోగ మరియు అధికారంలో భాగస్వామ్యం వుండాలని తాపత్రయ పడీ బ్రాహ్మణులు మనకు ప్రాతినిధ్య భాగస్వామ్యాన్ని ఎంత వ్యతిరేకించిన వినకుండా పీడిత కులాల ప్రజలకు, మత మైనారిటీలకు..రిజర్వేషన్ లు కలిపించాడు సాహు మహారాజ్ ఆశయాలను సాధించే దిశా గా పోరాటం చేద్దాం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, వెంకటయ్య, వికారాబాద్ జిల్లా జేఏసీ నాయకులు ముకుంద నాగేశ్వర్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, సిఐటియు జిల్లా నాయకులు బూస చంద్రయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు సాలేటి వెంకట్, రఘురాం, తదితర ప్రజా సంఘాలు మరియు వివిధ పార్టీల పాల్గొన్నారు.

# భర్త ప్రోత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్ 26: భర్త ప్రోత్సాహం.. తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగాం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచింది ఓ యువతి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన సరిత గౌడ్ పేదరికం ఆత్మవిశ్వాసం ముందు నిలువదని నిరూపించింది. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీలోనే కెమిస్ట్రీ విభాగంలో పిహెచ్ డి చేస్తూనే సరిత గౌడ్ 2024లో వెలువడిన నోటిఫికేషన్‌లో ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ)గా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది. ఈ సందర్భంగా సరిత గౌడ్ మాట్లాడుతూ ..నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉద్యోగాం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన విజయం వెనుక తన భర్త డాక్టర్”బందారం వెంకటేశ్వర్లు గౌడ్, తల్లిదండ్రులు అనసూర్య సత్యనారాయణ గౌడ్ ల ప్రోత్సాహం.. అన్నదమ్ముల సహకారాన్ని మరువలేనన్నారు. ఈ మేరకు తమకు పూర్తి సహకారం అందించిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ లు కూతటి భాస్కర్, డాక్టర్ పి.మురలీధర్ రెడ్డి లు ఎంతో ప్రోత్సహించడం తోపాటు విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారన్నారు. పేదరికాన్ని జయించి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం అభినందనీయమని పలువురు గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాం సాధించడంతో సరిత గౌడ్ ను పలువురు ఘనంగా సన్మానించారు. పేదరికంలో జన్మించినప్పటికి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాం సాధించడం గొప్పవిషయమని తెలిపారు.

# దేశ వ్యాప్తంగా జూలై 1వ తేది నుండి అమలు కానున్న నూతన చట్టాలు

**– నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి దశల వారీగా ముగిసిన శిక్షణా తరగతులు**

**– ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి**

**– వనపర్తి జిల్లా పోలీసులకు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపీఎస్**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా ప్రధాన కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు నూతన చట్టాల గురించి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపిఎస్ ఈ రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి మరియు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో జిల్లాలోని ప్రతి అధికారులు మరియు సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉ ంటుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహి భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(భారతీయ సాక్ష్యా అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని,కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు. అరెస్ట్,వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు,తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు. భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ,అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు,విధి విధానాలు,విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని,ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన డీసీఆర్బీ డిఎస్పీ కృష్ణ కిషోర్, భాష మూర్తిమరియు పోలీసు అధికారులు ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు

## స్పీకర్ ప్రసాద్ కుమార్ అధ్వారంలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నూతన భవనం ఏర్పాటు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 26: వికారాబాద్ పట్టణంలో వికారాబాద్ జిల్లా ప్రజా పరిషత్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి కలిసి పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సాందీపని వేద గురుకుల పాఠశాల లోని విద్యార్థులకు ఒకరోజు భోజనాన్ని ఏర్పాటుచేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 26: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని సాందీపని వేద గురుకుల పాఠశాల లోని విద్యార్థులకు ఒకరోజు భోజనాన్ని ఏర్పాటు చేసిన రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి. బుధవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని సాందీపని వేద గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఒకరోజు భోజనం కొరకు రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సలాబ్ యాదగిరి, కుమార్తె స్వరాభి శిల్ప భర్త ప్రవీణ్ గ్రామం, తునికి యు ఎస్ ఏ అట్లాంటా 31,00 రూపాయలు విరాళం అందజేయడం జరిగింది.

## యాంటీ డ్రగ్స్ స్కాడ్ పేరుతో 13.50లక్షల స్వాహా




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్ 25: యాంటీ డ్రగ్స్ స్క్వాడ్ పేరుతో రూ.13.50 లక్షలు స్వాహా సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు బెదిరించి రూ. 13.50 లక్షలు కాజేశారు. సైబర్ నేరగాళ్లు ముంబాయి ఇంటెలిజెన్స్, నార్కోటెక్ యాంటీ డ్రగ్ స్క్వాడ్ అధికారులమని బాధితుడి ఫోన్ చేశారు. మీరు డ్రగ్స్ ఐర్లాండ్కు చేసిన కొరియర్ పట్టుబడిందని, విచారణకు వస్తున్నామని బెదిరించారు. భయపడిన అతను వారు అడిగిన సమాచారం ఇవ్వడంతో ఖాతా నుంచి డబ్బును కాజేశారు. దింతో స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో కారు ధ్వంసం అయిన దానికి జనరల్ బీమా వర్తిస్తుంది.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 26: ఈనెల 23వ తేదీ ఆదివారం రోజున మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులో పకీర్ సాబుల గుట్ట వద్ద జరిగిన స్కార్పియో ప్రమాదవశత్తు కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. అందుకు సంబంధించిన అన్ని కాగితాలు తీసుకొని నిజామాబాద్ హెడ్ ఆఫీస్ కు రావాలని ప్రసాద్ రెడ్డి కారు యజమాని ఝాన్సీ లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మానెగల్ల రామకృష్ణయ్య కారుకు సంబంధించిన అన్ని రకాల కాయితాలు తీసుకొని రావాలని చెప్పారు. ఇన్సూరెన్స్ కోసం కాగితాలు అప్పగించగానే తాము కారు చూసి ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు రామకృష్ణయ్య కాగితాలను వారం రోజుల్లో పల నిజామాబాద్ హెడ్ ఆఫీస్ కు తీసుకువచ్చి ఇస్తానని తెలిపారు.

## వివాహ ప్రథనం వేడుకలో పాల్గొన్న పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 26: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం ఉట్ పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మేత్రి శరణప్ప గారి కూతురి వివాహ ప్రథనం వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి ముందుగా వధువు కి ఆశీర్వదిస్తూ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు వారితో సంగారెడ్డి. దేవారెడ్డ్ మాజీ సర్పంచ్ లు . గణపతి . అంజిరెడ్డి పి ఎ సి ఎస్ వైస్ చేర్మెన్. రాంరెడ్డి .వెంకట్ రెడ్డి .శివ రెడ్డి. గాల్ రెడ్డి .తదితరులు పాల్గొన్నారు

## లపు డయల్ యువర్ డీఎం తాండూరు




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్26): వికారాబాద్ జిల్లా తాండూరు డిపో పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం తేదీ: 27-06-2024 గురువారం సాయంత్రం 4నుండి 5 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ సమత తెలిపారు ప్రయాణం లో సమస్యలు, పరిష్కారం, సూచనలు, సలహా ల కోసం ఫోన్ నెంబర్ 9959226251 కు డయల్ చేయాలని కోరారు.

## కస్తూర్బాగాంధీ బాలికల విద్యలయం మరియు జూనియర్ కళాశాల ను మరియు హాస్టల్ ని తనిఖీ

### - కళాశాల సమస్యలు తెలుసుకున్న డా. పట్లోళ్ల .సంజీవ రెడ్డి శాసనసభ్యులు

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 26: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం లో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యలయం మరియు జూనియర్ కళాశాల తనిఖీ చేసిన డా.పట్లోళ్ల సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణి చేసి అనంతరం పాఠశాల లోని తరగతి గదులు మూత్ర శాలలు మరియు వంట శాల ను పరిశీలించి ఏ అవసరం ఉన్న మా దృష్టికి తీసుకోనిరండి మేము జిల్లా కలెక్టర్ మరియు మా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకరావడం జరుగుతుంది మరియు విద్యార్థులు కూడా మంచిగా చదువుకొని మీ తల్లి తండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కోరుతున్న అన్నారు మరియు ఈ కార్యక్రమంలొ ఏమ్మెల్యే తో పాటు పట్లోళ్ల. సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, రమేష్ చౌహాన్ ఎంపీపీ తనయుడు. పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ మాణిక్యం మాజీ ఎంపీటీసీశంకర్ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసిన

### -సిద్దిపేట మాజీ కౌన్సిలర్ బాసంగారి వెంకట్

దుబ్బాకబీ జూన్26,(తెలంగాణ కెరటం): పార్లమెంట్లో విజయం సాధించి ప్రమాణస్వీకారం చేస్తున్న కేంద్ర మంత్రులకు మరియు పార్లమెంట్ సభ్యులను కలిసి ఘనంగా సన్మానించిన సిద్దిపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బిజెపి నాయకులు బాసంగారి వెంకట్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి బండి సంజయ్ లను నియమించి రాష్ట్రానికి రెండు కేంద్ర మంత్రి పదవులు ఇచ్చిన దేశ ప్రధాని మోడీ ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఢిల్లీలోని వారి నివాసంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లను మరియు మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.మెదక్ పార్లమెంటులో విజయం సాధించిన రఘునందన్ రావు కి అభినందనలు తెలియజేస్తూ రఘునందన్ రావు గెలుపుకు కృషిచేసిన బిజెపి ప్రతి ఒక్క కార్యకర్తకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ రఘునందన్ రావుని పార్లమెంటు పంపించడం ఆనందదాయకంగా ఉందన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజెపి ప్రభుత్వమేనని కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ పాలనలో ప్రజలంతా సురక్షితంగా ఉన్నారని ఈ పార్లమెంట్ ఎన్నికలు స్ఫూర్తి తీసుకొని రానున్న రోజుల్లో ప్రతి గల్లీలో కాషాయ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని కోరారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 26: జిల్లాను,రాష్ట్రాన్ని,మన దేశాన్ని అంతర్జాతీయంగా మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించి ఆరోగ్యకరమైన జీవసమాజాన్నిఅభివృద్ధి లోనికి తీసుకురావాలి జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మీ శారద,మత్తు పదార్థాల విక్రయం, రవాణా చేయడం చట్ట వ్యతిరేకం ఎస్పీ బాలస్వామివిద్యార్థులు,యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ర్యాలీ.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.

బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నుండి రాందాస్ చౌరస్తా వరకు.ర్యాలీ నిర్వహణ. జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి లక్ష్మీ శారద,జిల్లా ఎస్పీ బాలస్వామి అడిషనల్ ఎస్పీ మహేందర్,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ,జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్ర గౌడ్,జిల్లా అధికారులుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రాందాస్ చౌరస్తా కూడలిలో మానవహారం నిర్వహించి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం మంభోజిపల్లి లోని గీతా స్కూల్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మీ శారద మాట్లాడుతూలి మన మెదక్ జిల్లాను,రాష్ట్రాన్ని,మన దేశాన్ని అంతర్జాతీయంగా మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించి ఆరోగ్యకరమైన జీవసమాజాన్నిఅభివృద్ధి లోనికి తీసుకురావాలనీ ఏ మందు అయితే మన శరీరాన్ని మనసును నిర్వీర్యం చేస్తుందో హింసకు పురిగొలుపుతుందో అలాంటి దాన్ని మాదకద్రవ్యం కిందే భావించాలని చెప్పారు. గంజాయి,లోకల్ గాఅందుబాటులో ఉంటుందని ఆర్థిక తారతమ్యం లేకుండాపేద ధనిక అనే భేదం లేకుండా క్షణికమైన ఆనందం కోసం ఈ మత్తు పదార్థాలను ఉపయోగించి మీ జీవితం మీ తరాల జీవితం కూడానాశనం చేసుకుంటున్నారని ఒక్కసారి పునరాలోచన చేయాలని చెప్పారు.మాదకద్రవ్యాల నివారణకు చట్టాలు కఠినంగా ఉన్నాయని నార్కోటిక్ డ్రగ్స్ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు మీకుఅందుబాటులో తెలిసి ఎవరైనా మాదకద్రవ్యాలు తయారు చేస్తున్న రవాణా చేస్తున్న కలిగి ఉన్న అమ్ముతున్న వాటి నిర్మూలనకు మీ వంతు కర్తవ్యం గా మాకు సమాచారంతెలియజేయాలని,వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు. మెదక్ జిల్లాలో కల్లు బాగా అమ్ముతున్నారని వాటిలో కూడా మత్తు పదార్థాలు కలుపుతున్నారని వీటివల్ల కూడా చాలా ప్రమాదకరమని వ్యసనపరులను గుర్తించాలన్నారు.

గంజాయి అయితే విచ్చలవిడిగా పంటలు పండిస్తున్నారని మీరందరూ రకరకాల గ్రామీణ ప్రాంత వాసుల నుండి వచ్చారు కాబట్టి మీ అందరికీ ఎక్కడ గంజాయి పడుతుందో తెలిసి ఉంటుందని మీ కుటుంబంలో ఎవరైనా డ్రగ్స్ బానిసలై ఉంటేఅలాంటి వివరాలను మాకు తెలియజేసి వారిని విముక్తులు చేయడంలో సైనికులవలె భారత దేశ పౌరులుగా సాటి మనిషిని మత్తుకు బానిసైపోకుండా రక్షించాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని చెప్పారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని



పాడు చేసుకోవద్దని అన్నారు. మాదక ద్రవ్యాలు అలవాటు వల్ల అవయవాలు దెబ్బ తిని ఆరోగ్యం దెబ్బతిని కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు మానసికంగా కృంగిపోతానికి, నాడీ వ్యవస్థ మొత్తం దెబ్బతిని ఆరోగ్యం క్షిణించి పోతుందని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు.ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు.తల్లిదండ్రులు సైతం తమ పిల్లల వ్యవహార శైలిని పరిశీలిస్తూ ఉండాలని మత్తు పదార్థాలు అలవాటు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వం మత్తు పదార్థాలపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని విద్యార్థి దశ నుంచి మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 26 వ తేదీన అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల వినియాగం అలవాటు ఉన్న వ్యక్తుల సమాచారం పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖల సిబ్బందికి తెలియ చేయాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యముగా ఉంచుతామని తెలిపారు. ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ..మత్తు పదార్థాలు సేవించడం వల్ల శారీరకంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని యువత, విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల మానసిక స్థితి సరిగా లేక నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాలలో కొందరు వ్యక్తులు డబ్బు సంపాదన ధ్యేయంగా యువతకు మత్తుపదార్థాలు చాక్లెట్ల తదితర తినుబండారాల రూపంలో అలవాటు చేస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.పోలీస్ శాఖ తరపున నిత్యం గంజాయి ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులు విక్రయించే వ్యక్తులపై నిత్యం ఏదో ఒకచోట కేసులు నమోదు చేస్తూనే ఉన్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తే జరిగే అనర్థాలుపై అవగాహన కలిగి వుండాలనీ ఎక్కడైన గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు గాని విక్రయించే వ్యక్తులు వివరాలు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు ,విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాందాస్ చౌరస్తాలో డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్ రహిత సామాజమే లక్ష్యంగా సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేపించారు.

## అధికారంలో ఉన్నామా ప్రతిపక్షంలో ఉన్నామా అనేది కాదు దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం



దుబ్బాక:జూన్26,(తెలంగాణ కెరటం): అధికారంలో ఉన్నామా ప్రతిపక్షంలో ఉన్నామా అనేది కాదు దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని దుబ్బాక స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని ఐఓసీ భవనంలో దుబ్బాక నియోజకవర్గం పలు శాఖలకు సంబంధించిన అధికారులతో జిల్లా పాలన అధికారి మను చౌదరి స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.పలు శాఖలో ఉన్న సమస్యలపై రివ్యూ సమావేశంలో గ్రామాలలో ఉన్న సమస్యలపై నేరుగా కలెక్టర్ ముందే సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ఆకరించి దుబ్బాక నియోజకవర్గం ముందు వరుసలో ఉంచాలని అన్నారు. ఒకప్పుడు దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో ముందు వరుసలో ఉండేదని అన్నారు. ఇప్పుడు వెనుకంజలోకి వెళ్ళిపోతుందని అన్నారు. ప్రభుత్వం ఉందా మనం అధికారంలో ఉన్నామా ప్రతిపక్షంలో ఉన్నామా అనేది కాదు అభివృద్ధి చేశామా అన్నదే ముఖ్యమని అన్నారు.అన్ని శాఖల అధికారులు స్పందించి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు కావలసిన వసతులన్నీ సమకూర్చాలని అన్నారు. మల్లన్న సాగర్ నుండి వచ్చే కాలువలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు.త్వరలో వాటిని కూడా పూర్తి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పి చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమిరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, మున్సిపల్ కౌనిలర్స్,అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా. ప్రధాన ప్రతినిధి జూన్ 26: మెదక్ జిల్లా రామయంపేట పట్టణంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రామయంపేట్ పోలీస్ సి ఐ వెంకటరాజాగౌడ్, ఎక్సైజ్ సీఐ రాణి, ఎస్ రంజిత్ కుమార్ స్థానిక పోలీసు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ తీయడం జరిగింది.ర్యాలీ అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు మెదక్ జిల్లా పోలీసు కళాబృందం వారిచే అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ రోజు ప్రభుత్వ జూనియర్ జూనియర్ కళాశాల యందు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో పాల్గొని, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

# జిల్లా వికలాంగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్.



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం గత కొంతకాలంగా వారి సమస్యలపై పోరాడుతూ ఈరోజు ఏ.కో పార్క్ దగ్గర అఖిలపక్ష ఐక్యవేదిక తో సమావేశమై వారి డిమాండ్ల సాధనకు కృషి చేయాలని కోరడంతో వెంటనే ఒప్పుకుని వారి డిమాండ్లు సాధించే వరకు వారి వెంటే ఉంటామని అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు సభ్యులందరూ ఏక కంఠంతో ఒప్పుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు ఇస్తామని చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని, వారికి ఇస్తానన్న 6000 పింఛన్, మరియూ మూడు చక్రాల బండి, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, ప్రభుత్వ ఉద్యోగాలు వెంటనే ఇచ్చి తమ హామీలు నెరవేర్చాలని , ప్రభుత్వ పరంగా వారికి తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల వనపర్తి నుండి హైదరాబాదు వరకు పోరాటం చేస్తామని, త్వరలో సంబంధిత మంత్రిని మరియు ఉప ముఖ్యమంత్రి ,ముఖ్యమంత్రిని కూడా కలిసి వారి డిమాండ్లు నెరవేరే విధంగా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వారి సభ్యులతో పాటు ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్ , విజయ్ రామ్ లి, సుశీల, మహేశ్వరి, శాంతమ్మ ,అన్నపూర్ణ, శేఖర్ నాయకులు శివకుమార్, చందు, బొడ్డుపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నుండి సిపిఐ లోకి మండల కార్యదర్శి కంగ్టి




తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 26: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల శాఖ కార్యదర్శి మొయినోద్దీన్ సిపిఎం వీడి బుదవారం సిపిఐ లోకి చెరారు డివిజన్ కార్యదర్శి ఆనంద్ నాయకులు చిరంజీవి పార్టీ కండువను కప్పి స్వాగత పలికారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లో ఉండి సిపిఐ పార్టీ పని చేస్తుందని అన్నారు

# డ్రగ్స్ ని రూపుమాపడంలో ప్రతి ఒక్కరు సహకరించండి.

**- జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి సూచించారు.**






తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 26: గంజాయి సేవించిన వ్యక్తి మత్తులో ఎన్నో చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు చేసే అవకాశం ఉంది.తమ పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలి లేదంటే తప్పదు మూల్యం జూన్ 26 న మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కారించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నుండి రాందాస్ చౌరస్తా వరకు. ర్యాలీ నిర్వహణ ర్యాలీను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీ. రాహుల్ రాజ్ %ూ.ా, ×.ూా.ా%, గారు, జిల్లా ఎన్.వి డా.శ్రీ.బి.బాలస్వామి ఐ.పి.ఎస్ గారు జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి లక్ష్మీ శారద గారు, సిహెచ్ జితేందర్ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి గారు, జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ.ఎస్.మహేందర్ గారు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పట్టణాలు, మండలాలలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాందాస్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సంతకాలు సేకరణ నిర్వహించడం జరిగింది.

**-మారక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ**

వేము మారకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి అవుతానని, వీటి వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకము, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియపరుస్తానని, డ్రగ్- రహిత సమాజం లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామినౌతానని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డా.శ్రీ.బి.బాలస్వామి ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ....దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా మత్తు పదార్థాల సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి వాటిని యువతకు దూరం చేయాలనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో ఈ రోజు ర్యాలీ కార్యాక్రమాన్ని జిల్లా అధికారులతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధికి అవరోధంగా గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు లేకుండా చేయ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. యువతను ప్రజలను రక్షించవలసిన బాధ్యత మన పైనే ఉందన్నారు. గంజాయి సేవించిన వ్యక్తి మత్తులో ఎన్నో చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు చేసే అవకాశం ఉన్నందున ముందుగానే దాన్ని నిర్మూలించాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి ప్రజలతో సంబంధాలు ఏర్పరుచుకుని గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు సేవించకుండా విక్రయించకుండా నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, ఈ విషయం గురించి ప్రజల్లో మెరుగైన చైతన్యం కొరకు పోలీసు కళాబృందం వారిచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. లాడ్జీలు, బస్టాండ్లు, కాలేజీలు, లేబర్ అడ్డాలు తదితర ప్రదేశాల పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా మత్తు పదార్థాల సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి వాటిని యువతకు దూరం చేయాలనే లక్ష్యంగా జిల్లా సిబ్బంది పని చేయాలని సిబ్బందిని సూచించారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలేజీలపై దృష్టి సారించాలని, గంజాయి అమ్మకాలు, వినియోగం వలన జరిగే పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రతి గంజాయి రవాణా, సాగుకు పాల్పడే వారి మూలాలను గుర్తించి వారిని పట్టుకోవాలని, గంజాయి రవాణాకు పాల్పడిన నిందితులపై అవకాశాన్ని బట్టి వారిపై పీడీయాక్ట్ లను నమోదు చేయడంతో పాటు గంజాయి నిందితుల నేరాలు కోర్టులో రుజువైయ్యే విధంగా నైపుణ్యంతో కూడిన దర్యాప్తుతో పాటు తగిన సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశ పెట్టాలని సూచించారు. అలాగే గంజాయి వాడే వారి కళ్ళు ఎర్రబడటం, నోరు పొడిబారడం మరియు మగతగా ఉండటం, జ్ఞాపకశక్తి తగ్గడం, బలహీనమైన శరీరాకృతి, హృదయ స్పందన రేటు పెరగడం తీవ్రమైన వికారం వాంతులు ఉంటాయి. కాబట్టి యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. తమ పిల్లలు కాలేజీలకు వెళ్తున్నారా లేదా, ఎవరితో తిరుగుతున్నారు, ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టి సారించాలి. లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని పిల్లల ప్రవర్తనలో ఏమాత్రం తేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని తల్లిదండ్రులు సకాలం లో గుర్తించి పిల్లల భవిష్యత్తును దేశ భవిష్యత్తును కాపాడాలని అన్నారు. ఈ విషయం గురించి ప్రజల్లో మెరుగైన చైతన్యం కొరకు పోలీసు కళాబృందం వారిచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అభివృద్ధికి అవరోధంగా మత్తు పదార్థాలు లేకుండా చేయ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే మెదక్ జిల్లాపోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గంజాయి మరియు మత్తు పదార్థాల విషయంలో చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి క్షుణ్ణంగా వివరించడం జరిగింది.

అనంతరం మెదక్ పట్టణంలో గీతా హై స్కూల్ నందు మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా " సాక్ష్యం స్పష్టంగా ఉంది... నివారణ పెట్టుబడి" అనే అంశం పై జరిగిన సమావేశంలో ప్రసంగించిన కలెక్టర్ ,జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మీ శారద గారు సిహెచ్ జితేందర్ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి గారు ,జిల్లా ఎస్పీ డాక్టర్. బాలస్వామిఐ, అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మీ శారద,సిహెచ్ జితేందర్ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ.ఎస్.మహేందర్ , మెదక్ డి.యెస్.పి డాక్టర్.రాజేష్ , జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ గారు ,జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ గారు ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి గారు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్ర గౌడ్ గారు , జిల్లా అధికారులు, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, బాల బాలికలు,జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానిస కావద్దు

**- దుబ్బాక సిఐ శ్రీనివాస్**





దుబ్బాక:జూన్26,(తెలంగాణ కెరటం): మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం " సందర్భంగా పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ ని బుధవారం రోజున దుబ్బాక పిఎస్ సిబ్బంది మరియు తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్ దుబ్బాక విద్యార్థుల తొ పాటుగా.... డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన అవగాహణ కల్పించటం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానిస కావద్దని చాలా ప్రమాదమని అవగాహన కల్పింస్తూ, డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయటం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గంగరాజు,పోలీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు మారక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కావద్దు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 26: అంతర్జాతీయ మారకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల రామాయంపేట లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులతో మారకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా కళాశాల నుండి సిద్దిపేట చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటుగా రామాయంపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ,రామయంపేట ఎస్సై కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, రామాయంపేట నగర సిఐ వెంకటరాజా గౌడ్ ,ఎస్సై రంజిత్ ఉపన్యాసిస్తూ విద్యార్థిని విద్యార్థులు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటికి ఆకర్షితులు కావద్దని మరకద్రవ్యాల వల్ల చాలామంది తమ జీవితాలను పోగొట్టుకున్నారని, విద్యార్థులు తాము అనుకున్నది సాధించాలంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మారకద్రవ్యాలకు అసలు ఆకర్షితులు కాకూడదని మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెప్పడం జరిగింది. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి,సిఐ వెంకటరాజుగౌడ్, ఎస్సై రంజిత్ కుమార్, ఎక్సైజ్ సిఐ రాణి, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 26):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలములోని బొమ్మనపల్లి గ్రామంలో 1994-1995 ఏడవ తరగతి కి చెందిన పూర్వ విద్యార్థులు తమకు విద్య బుద్దులు నేర్పి సత్రప్రవర్తన తో సమాజములో మంచి పౌరులుగా తీర్చి దిద్దిన ఉపాధ్యాయులు సింగోటం పదవీవిరమణ పొందిన సందర్బంగా బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం వెల్టూర్ గేటు వద్ద ఘనంగా శాలువా కప్పి పూలమాలతో సన్మానించి వెండి సరస్వతి దేవి విగ్రహం దంపతులకు అందించి గురువు ఆశీస్సులు తీసుకున్నారు.అదే విధంగా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు నరేందర్ ను కూడా శాలువా తో సన్మానం చేశారు.

ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు కాత్రవత్ చీను నాయక్, నవీన్, విజయశంకర్, శ్రీరామ్, తిరుపతయ్య, వెంకటయ్య,బాబు,వీరయ్య, గణేష్, శంకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి







తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 26): నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరములో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, డి ఎం చ్ ఓ సుధాకర్ లాల్ , తో కలిసి సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల పై ,వైద్యాధికారులు, మునిసిపల్ అధికారులు సంబంధిత శాఖ అధికారుల తో, సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సమయంలో దోమలు, ఈగలు, వైరస్ బ్యాక్టీరియా వ్యాప్తిచెంది సీజనల్ వ్యాధులు ప్రబలే బెడద ఎక్కువ. ప్రజలపై ప్రతాపం చూపుతాయి. తగిన జాగ్రత్తలు తీసుకుంటే టైఫాయిడ్, మలేరియా, డెంగీ, డయేరియా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధులను నిరోధించవచ్చు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వాటి నిరోధానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అని జిల్లా కలెక్టర్ తెలిపినారు ,జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు పారిశుద్ధ కార్మికులు, వైద్య మరియు అంగన్వాడి వర్కర్లు ఏఎన్ఎంలు, ఆశ ,ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి మరియు వారి ఇంటి పరిసరాలను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం పనులు నిర్వహిస్తూ ఉండాలని, అలాగే ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా నీటి తొట్టిలలో, టైర్ లలో మురికి నీరు ఉండకుండా చూసుకోవాల్సిన బాద్యత ఇంటి వారు తీసుకోవాలని వారికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇళ్ల పై కప్పు పై టైర్లు, కొబ్బరి చిప్పలు, కూల్ డ్రింక్స్ బిరడాలు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని తెలియజేశారు. అందువల్ల వీటిలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ చెప్పారు. ప్రతి వార్డుకు ప్రత్యేక అధికారిని నియమించి పర్యవేక్షణ చేయించాలని తెలిపారు.గ్రామాలలో ఏ ఒక్కరు వ్యాధుల బారిన పడకుండా చూడాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలినట్లయితే తక్షణమే ఆయా గ్రామాలకు వెళ్లి చికిత్స అందించాలని, అవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ బృందాలతో మెడికల్ బృందాలు సమన్వయం చేసుకొని వెళ్లాలని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే పై ప్రజలకు అవగాహన కల్పించాలని, అంగన్వాడి, ఆశా వర్కర్లను భాగస్వాములు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ లు క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్య పనులు, డ్రైనేజ్ వ్యవస్థలు, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. మునిసిపల్ అధికారులు ఒక ప్రణళికలు రూపొందించుకోవాలి అని తెలిపినారు మున్సిపల్ కమిషనర్లు,ఇంటింటికి తిరిగి ప్రతిరోజు సమావేశాలు నిర్వహించాలి .గ్రామాలలో వాన నీటి గుంతలు ఉండరాదు, ఎక్కడైనా మురికి నీటి, మంచి నీటికి , అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి అని ,ప్రతి మండలం, గ్రామాలలో ఆయిల్ బాల్స్ వేయాలి ,ప్రతి రోజు గ్రామాలలో ఫాగింగ్ చేయాలి, , అని డిపిఓ ని ఆదేసించినారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో డిపిఓ కృష్ణ, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రి ని తనిఖీ చేసిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 26: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో గల ఏరియా ఆసుపత్రి ని నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది ఆసుపత్రి లో రోగులను పట్టించుకోవడం లేదని అటెండెన్స్ సరిగా లేదని పారిశుద్ధ్యం తదితర అంశాల పై శాసన సభ్యులు సిబ్బంది పై ఫైర్ అయ్యారు ఇకనుండి డాక్టర్లు సమయపాలన పాటించాలని పారిశుద్ధ్య కార్మికులు ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని.నర్సులు మిగతా సిబ్బంది రోగులను కంటికి రెప్పలా చూసుకోవాలని ఆదేశించారు ప్రజలకు కష్టపెడితే సహించనని కఠినమైన చర్యలు తీసుకుంటానని అన్నారు గత కొంత కాలంగా చాలా కంప్లైంట్స్ వస్తున్నాయని నేను మాల్లోకాసరి వచ్చే లోపు అన్ని మారాలని అన్నారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్.మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి. కౌన్సిలర్లు వివేకానంద .హన్మాండ్లు రామకృష్ణ.నర్సింలు రమేష్ చౌహాన్ .ముదిరాజ్ శంకర్ సద్దాం.లోకేస్ రెడ్డి పాల్గొన్నారు



# మాదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల యువత జీవితాన్ని కోల్పోతుంది

**– ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీలో జిల్లా కలెక్టర్,**






తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 26): నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్, తమ పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లితండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ అన్నారు. బుధవారం జూన్ 26న ప్రపంచ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా దినోత్సవాన్ని జిల్లా పోలీస్, జిల్లా సంక్షేమ శాఖలు సంయుక్తంగా నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ మైదానంలో నిర్వహించిన భారీ ర్యాలీనీ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు ఎస్పీ రామేశ్వర్ నాగర్ కర్నూల్ మునిసిపల్ చైర్ పర్సన్ కల్పన, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిని గాయత్రి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి , డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ లాల్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ లతో కలిసి మాదకద్రవ్యాల వాడకం అనర్థాలపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ ప్రారంభించారు. ర్యాలీనీ పోలీస్ స్టేషన్ నుండి శ్రీపురం చౌరస్తా మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించి పాల్గొన్నారు. అధికారులు, సిబ్బందితో నిర్వహించిన ఈ ర్యాలీ మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యతం డ్రగ్స్ తో స్నేహం చేయొద్దు ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు.. డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం అని నినాదాలతో సాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తమ పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లితండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఒక్కసారి వాడి చూద్దామని ఒక్కసారి వాడటం వల్ల బానిస అయిపోనని అనుకొని మొదటిసారి వాడతారన్నారు. ఆ ఒక్కసారి అని చేసిన మొదటి తప్పుకే యువత కాలక్రమేణా బానిసలై తన జీవితం తో పాటు తనపై ఆధార పడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు ఛిద్రం అయిపోతాయని పేర్కొన్నారు. అందుకే యువత ఆ ఒక్కసారి కూడా సిగరెట్, గుట్కా, పాన్ మసాలా, గంజాయి వంటి వాటి జోలికి పోవద్దని పిలుపునిచ్చారు. యువత గొప్ప కలలు కానీ వాటి సాకారానికి పాటు పడాలని కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడైనా మత్తు పదార్థాలు వాడినట్లు తెలిసిన, ఉత్పత్తి చేసిన పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జీవితాన్ని మలుచుకునే ఈ వయసులో మాదకద్రవ్యాలకు బానిస కావటం వల్ల జీవితం నాశనం అవుతుందని అన్నారు .ఆలోచన మందగించే ఏదైనా విషంతో సమానమని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో యువత మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దని, ఒకవేళ వాటికి బానిస అవుతే జీవితానికి అర్థమే ఉండదని అన్నారు. యువత కుటుంబానికి అండగా నిలబడాలని కోరారు. జిల్లా

**ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ:–**

యువత మత్తు పదార్థాల వాడకం నుండి దూరంగా ఉండాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా చెడు అలవాట్లకు గురి కావద్దన్నారు. ఎవరైనా తమ ఇంట్లో కాని స్నేహితులు కానీ చెడు అలవాట్లకు గురి అవుతుంటే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. యువత తమ భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రుల జీవితాల్లో పెను విషాదాన్ని నింపుతాయి అనే నిజాన్ని మరచిపోవద్దని హితవు పలికారు. మాదక ద్రవ్యాల ఫ్రీ జిల్లాగా నాగర్ కర్నూల్ నీ తీర్చిదిద్దాలని తద్వారా రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగినది మన భారత దేశమని అందువల్ల యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు యువత చేతుల్లో ఉందన్నారు. అందుకే యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి తప్ప ఎప్పటికీ మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, ఇతర జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, సఖి కోఆర్డినేటర్ సునీత, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

# మక్తల్ వ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతం.

**– ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్**





తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని,అలాగే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలను బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా %ూదీవూ% రాష్ట్ర నాయకులు వినయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ జరగక విద్యార్థులు విద్యకు దూరం కావాల్సి వస్తుంది అని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పైవేటు పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తూ (పుస్తకాలు,యూనిఫామ్ ,బెల్ట్ టై) వంటి అమ్ముకుంటూ విచ్చలవిడిగా రాజ్యం ఏలుతున్నారని పలుమార్లు పుస్తకాలు అమ్ముతున్నారని ఆధారాలతో ప్రత్యక్షంగా అధికారులకు పట్టించిన నామమాత్రపు చర్యలు తీసుకుని ప్రవేట్ యాజమాన్యాలు ఇచ్చే సొమ్ముకు అమ్ముడుపోతున్నారు. ఇకనైనా జిల్లా విద్యాధికారి మొద్దు నిద్ర వీడి విద్యార్థులకు న్యాయం చేయాలని వార్తలు. అలాగే అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకొని నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలకు గుర్తింపును రద్దు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా మెగా ద్వారా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సత్వరమే భర్తీ చేయాలని అలాగే ప్రైవేట్ పాఠశాలలో 25% పేద మధ్య తరగతి విద్యార్థులకు కేటాయించాలి. ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డిమాండ్స్ ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. మెగా డీఎస్సీ ద్వారా 24 వేలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి, ఉపాధ్యాయ కొరత లేకుండా అధ్యాపక అధ్యపెకేతర సిబ్బందిని నియమించాలి. ఖాళీగా ఉన్నటువంటి డిఇఓ ఎంఈఓం పోస్టులను భర్తీ చేయాలి. విద్య హక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులకు కేటాయించాలి. ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల్లో తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి వంశి,సంయుక్త కార్యదర్శి వినయ్ , నగర ఉపాధ్యక్షుడు నిఖిల్, నరేష్ , నిహాల్, సందీప్ , రాహూల్, రాజు ,శరణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

- **మత్తుతో జీవితాలు చిత్తు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.**
- **మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత.**
- **జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ . ఐపీఎస్.**









తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకుయువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా నాయక్ ఐ ఏ ఎస్ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి సత్యనారాయణ చౌరస్తా, సావర్కర్ చౌరస్తా మీదుగా ఎస్పీ కార్యాలయం వరకు మాదకద్రవ్యాలు నిరోధం(సే నో టు డ్రగ్స్) అనే అంశంపై విద్యార్థులుతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతో జరిగే నష్టాలను వివరించారు. ఒక్క రోజు ర్యాలీ నిర్వహించి మరిచి పోకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనకు నడుం బిగించాలని కోరారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు.

యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలు మనుషుల ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తున్నాయని ఎంతోమంది జీవితాలు మద్యాంతరంగా ముగిసిపోతున్నాయని వాటిని పూర్తిగా అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చెడు వ్యాసన్యాలకు బానిసైతే వారి కుటుంబాలు చిన్నా భిన్నం కాక తప్పదని అని అన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. సమాజంలో ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని మరియు నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ నెంబర్. 8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, కోకెన్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారికి కఠిన శిక్షలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు. అవి నిర్మూలించాలంటే ప్రజలు యువత పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం ప్రచార పోస్టర్లను జిల్లా అధికారులతో కలిసి వారు విడుదల చేశారు. అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగం పై జరుగుతున్న పోరాటం లో క్రియాశీల భాగస్వామిని అవుతానని , డిగ్సు వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురుంచి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ భారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ కు తెలియచేస్తానని, డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని,డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. చివరగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవ%శీ% సందర్భంగా డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర జిల్లా అధికారులు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ అవగాహన ర్యాలీల్లో నారాయణపేట జిల్లాలోని అధికారులు ఆర్డీవో మధుమోహన్, డీఎస్పీ నల్లపు లింగయ్య, జిల్లా వైద్య శాఖ అధికారిని సౌభాగ్య లక్ష్మి, డి డబ్ల్యు నర్సింగరావు, డిఆర్డిఓ రాజేశ్వరి, జి సి డి వో పద్మనలిని, డిపిఆర్ఓ ఎంఎ రషీద్, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి సోమ నర్సయ్య, టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత తది తరులు పాల్గొన్నారు.

# దుంపలపల్లి నూతన బోర్ మేటర్ ప్రారంభించిన

- **మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమిరెడ్డి**
- **నాలుగో వార్డు కౌన్సిలర్ ఇల్లెందుల శ్రీనివాస్**



దుబ్బాక:జూన్26,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి నాలుగో వార్డులో నూతనంగా వేసిన బోర్ మోటార్ ను బుధవారం రోజున దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమిరెడ్డి,నాలుగో వార్డు కౌన్సిలర్ ఇల్లెందుల శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వనిత మాట్లాడుతూ,వార్డు ప్రజలకు నీటి కోసం ఇబ్బందులు కలగకుండా ఉండాలని బోర్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేయవద్దు: ధర్మ సమాజ్ పార్టీ అడ్వకేట్ దశరథం.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేయవద్దని ధర్మ సమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం నాయకులు అడ్వకేట్ దశరథ్ కుమార్ డిమాండ్ చేశారు నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ .ప్రస్తుతం నడుస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే నియమించి నాణ్యమైన విద్యను అందించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు పాఠశాలలో అహ్లాదకర వాతావరణం కలిగి ఉండాలని,ఆడుకోవడానికి పాఠశాల ఆవరణంలో ఆట స్థలం ఉండాలన్నారు అలాగే విద్యా హక్కు చట్టం ప్రకారం అన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో 25% సీట్లను ఎస్సీ, ఎస్టీ,అణగారిన వర్గాల పిల్లలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# పరారైన నీట్ పేపర్ లీక్ సూత్రధారి

నీట్ పేపర్ లీక్ కేసులో రోజుకొక ఆసక్తికర పరిణామం బయటపడుతోంది. ఈ నేపథ్యంలోనే వ్యవహారంలో సూత్రధారిగా భావిస్తున్న ధారశివ్ జిల్లాలోని ఉమర్గాలో ఉపాధ్యాయుడు ఈరన్న మష్నాజీ కొంగుల్వార్ తన భార్యతో కలిసి పరారైనట్టు స్థానిక పోలీసులు బుధవారం తెలిపారు. ఇటీవలే నాందేడ్ ఏటీఎస్ ఈరన్నను విచారించి, తర్వాత విడుదల చేసింది. ఆ తర్వాత అతను కనిపించకుండా పోయాడని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# మృతి చెందిన ఆవుకు నష్టపరిహారం అందజేత



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందేన్ పల్లి గ్రామానికి చెందిన గొల్ల బీంషప్ప కు చెందిన ఆవు పశువు గత సంవత్సరం జున్ నేలలో పోలం దగ్గర ఆవు కు కరేంటు శక్ తో ఆవు చనిపోయింది ఆవు చనిపోతే అట్టి రైతుకు నష్ట పరిహారం చెల్లించాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ గోల్లబింషప్ప ను తీసుకుని నారాయణ పేట కరేంటు ఆఫీసు లో దరఖాస్తు చేయడం జరిగింది. కరేంటు అధికారులు స్పందించి ఈరోజు డి ఈ ఆఫీసు లో పనిచేస్తున్న సీనీయర్ అసిస్టెంట్ జె మల్లేశం 40.000 నలభై వేల చేక్కును రైతు గోల్ల బీంషప్ప కు అందచేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో టిడిపి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు విరన్నగౌడ్ పాల్గొన్నారు

## నంబర్ ప్లేట్ లేని వాహనాలపై తనిఖీలు మక్తల్ పోలీసులు



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను మక్తల్ సీఐ చంద్రశేఖర్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అట్టి వాహనాలను సీజ్ చేసినారు సరైన పత్రాలు మరియు నెంబర్ ప్లేట్ లేకుండా తిరిగితే కఠిన చర్యలు తప్పవని మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఈ సందర్భంగా తెలిపారు. మక్తల్ మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా అనుమానితులు కనబడినట్లైతే వాహనాలపై నెంబర్ ప్లేట్లు లేనట్లయితే వెంటనే మక్తల్ పోలీసులను సంప్రదించాలని వారు తెలిపారు.

## అమ్మోరు తల్లి ఆశీస్సులతోనే ఎమ్మెల్యే అయ్యాను..



తెలంగాణ కెరటం: నందిగాం మండల్ ప్రతినిధి: జూన్ 26 మహిమాన్విత, కోట మైసమ్మ తల్లి దివ్య ఆశీర్వాదంతోనే తాను ఎమ్మెల్యేను అయ్యానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో కోట మైసమ్మ దేవాలయం వార్షికోత్సవ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగాపూర్ తనకు దేవుడిచ్చిన బంధమని, ఆ బంధాన్ని, బలగాన్ని మర్చిపోలేనని, నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తామన్నారు. అమ్మోరు తల్లి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సిరి సంపదలు, సుఖసంతోషాలు చేకూరేలా దీవించమని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, జింకల చంద్ర, తులసి రామ్, జటావత్ రాజు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నరసింహులు, ఎంపీటీసీలు కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, జ్ఞానేశ్వర్, రాధాకృష్ణ, తోట మహేందర్, కల్వకోల్ శేఖర్ గౌడ్,జే లక్ష్మణ్ నాయక్ , గబ్రూ, శ్రీను నాయక్ లు ఉన్నారు.


## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### – హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్ 26 : మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా నుండి హనుమాన్ టెంపుల్ మీదుగా మార్కెట్ నుండి చేర్యాల పోలీస్ స్టేషన్ వరకు విద్యార్థులతో కలిసి పోలీసులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ సతీష్ మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టపడి వారి భవిష్యత్తు కోసం శ్రమిస్తూ విద్యార్థులను చదివిస్తున్నారని, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి విద్యార్థులు తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయకుండా, క్రమశిక్షణగా ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై దామోదర్, మద్దూర్ ఎస్.ఐ ఎస్ కే. యోనోస్ అలీ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గోపాల మిత్రలు



తెలంగాణ కెరటం : నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 26: సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ మండలం చాంద్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన గోపాలమిత్ర మాణిక్యం ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. అందుకు గాను ఉమ్మడి జిల్లా లోని గోపాల మిత్రులు అందరూ కలిసి తమ వంతు సహాయంగా రూ. 1లక్ష ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేసి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర జిల్లా అధ్యక్షులు గంప శివకుమార్ . కార్యదర్శులు శ్రీకాంత్,రమేష్, సూపర్వైజర్లు తుక్కారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి గోపాలమిత్రులు పాల్గొన్నారు

# చలో రవీంద్ర భారతి లంబాడి హక్కుల పోరాట కై

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26: జులై 1వ తారీకు నాడు చలో రవీంద్ర భారతి హైదరాబాద్ లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్) ఆవిర్భావం! దినోత్సవం సందర్భంగా జాతీయ బంజారా సమ్మేళన సదస్సు నిర్వహించడం జరుగుతుంది. జాతీయ బంజారా సమ్మేళనం లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి సి) వ్యవస్థాప అధ్యక్షులు బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. లంబాడ హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా కమిటీ ఎస్టీ సెల్ మాచారెడ్డి మండల భూక్య శంకర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్టీ సెల్ జిల్లా రాణా ప్రతాప్ రాథోడ్ ఆధ్వర్యంలో

మా తాండా లో మా రాజ్యం అనే నినాదంతో మేము ఎంత మంది మో మాకు అంత వాటా అనే నినాదంతో 1997 జులై 1 ఒకటవ తారీఖున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నందు లంబాడి హక్కుల పోరాట సమితి (యల్. యచ్. పి. యస్) అనే సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సంఘం ఏర్పడి నేటికీ 28 సంవత్సరాలు అవుతున్నదని. సంఘము ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ బంజార జాతి సంఘాల ప్రతినిధులతో హైదరబాద్ నగరంలో జరిగే జాతీయ బంజారాసమ్మేళనంలి సమా వేశము ఉంటుందని , కావున ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి లంబాడి మేధావులు పెద్దలు, విద్యార్థులు అందరూ కదిలి రావాలని మనవి చేశారు. కార్యక్రమం ముఖ్యఅతిథిగా రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొంటారు. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం బంజారా భాషను లిపిని గుర్తించి రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో చేర్చాలని మన రాష్ట్రంలో ఉన్న



కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని వారు పేర్కొన్నారు.

బంజారా భాషను లిపిని గుర్తించినట్లయితే భారతదేశంలో ఉన్న బంజారా ప్రజలకు 25 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని వారు సూచించినారు. కావున బంజారా భాషను లిపి గా గుర్తించాలని భారతదేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడిని తీసుకురావాలని చెప్పేసి వారు చెప్పినారు, అలాగే కర్ణాటక రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అదే మాదిరిగా మన రాష్ట్రం నుంచి కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని పంపాలని వారు పేర్కొన్నారు. సమావేశంలో కార్యక్రమంలో మండల్ ఎస్టీ సెల్ భూక్య శంకర్ నాయక్, కాకలు గుట్ట విలేజ్ ప్రెసిడెంట్ తిరుపతి నాయక్, గజ్జ నాయక్ తండ విలేజ్ ప్రెసిడెంట్ బన్సినాయక్, సుబ్బు జాదవ్, విస్లాస్ సాయి, భూక్య శ్రీకాంత్, జిత్తు తదితరులు పాల్గొన్నారు

## పోక్సో కేసు లో నేరస్తునికి 20సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు 20వేల జరిమానా విధింపు.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణపేట జిల్లాధన్వాడ మండలానికి చెందిన మైనర్ బాలికను శంషాబాద్ లోని సిద్ధార్థ నాగర్ కాలనీకి చెందిన నరసింహ కృష్ణయ్య వయసు 21 సంవత్సరాలు వృత్తి, కారు డ్రైవర్ అనే వ్యక్తి ఒంటరిగా మా ఇంటిదగ్గర ఉన్న మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని బలాంతంగా తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడినాడని అట్టి విషయం



పై బాధితురాలి తండ్రి 16.09.2023 నాడు ధన్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై రమేష్ కేసు నమోదు చేయగా అప్పటి సీఐ రాజేందర్ కేసును ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా ప్రస్తుత ఎస్సై రమేష్, సీఐ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ విజయ్ కుమార్, అరవిందు, హెడ్ కానిస్టేబుల్ హనుమంతు కోర్టులో సాక్షులను క్రమ పద్ధతిలో ప్రవేశపెట్టగా నిందితిని పై నేరం నిరూపణ అయినందున ఈరోజు తేది:26.06.2024 నాడు లిగౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎండి. రఫీ లి నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, 20,000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది బాధితురాలికి 05 లక్షల రూపాయల పరిహారం ప్రభుత్వం చెల్లించవలసిందిగా తీర్పు ఇవ్వనైనది అని లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ లి తెలిపారు. కేసు ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తులకు శిక్ష పడకంలో బాగా పనిచేసిన అప్పటి పోలీస్ అధికారులను, ప్రస్తుత పోలీస్ అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో అమ్మాయిలను, మహిళలను వేధించిన, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## సింగరేణి కాంట్రాక్టు కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కొరకు సీ అండ్ ఎం డి ని కలిసిన ఏఐటియుసి నాయకులు

తెలంగాణ కెరటం, జూన్ 26, మందమర్రి: సింగరేణిలో పనిచేస్తున్న కన్వేయన్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకు కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సీఎం డి బలరాం నాయక్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా కన్విన్స్ డ్రైవర్ల వేతనాలు కాంట్రాక్టర్లు చెల్లించడం లేదని మరియు వారికి సీఎం పీఎఫ్ డబ్బులను కూడా చెల్లించ కుండా కాంట్రాక్టర్లే దండుకుంటున్నారని కన్వెన్స్ డ్రైవర్లకు సీఎం పిఎఫ్ అమలు చేసిన యాజమాన్యం కాంట్రాక్టర్లచే చెల్లించే విధంగా చూడాలని కన్వెన్స్ డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని భూ నిర్వాసితులకు సింగరేణి యాజమాన్యం టెండర్లు ఇస్తే కొందరు దళారులు ఆ టెండర్లను సబ్ టెండర్లకు ఇచ్చి డ్రైవర్లను కనీస వేతనాలు చెల్లించకుండా మోసగిస్తున్నారని భవిష్యత్తులో ఈ టెండర్లను భూ నిర్వాసితులకు లేదా నిరుద్యోగులైన సింగరేణి కార్మికుల పిల్లలకు ఇవ్వాలనీసి సి



ఎండి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే ఉన్నతాధికారులకు కన్వెన్స్ డ్రైవర్లకు కాంట్రాక్టర్లు సీఎం పిఎఫ్ చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ, సెక్రటరీ జెట్టి మల్లయ్య, అసిస్టెంట్ సెక్రటరీ వెల్ది ప్రభాకర్, ఏ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# మదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత




(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / జూన్ 26 : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఘట్కేసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు ఆధ్వర్యంలో ఘట్ కేసర్ మున్సిపల్ కొండాపూర్ లోని విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులతో మరియు విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజీ కోఆర్డినేటర్ శ్రీలత, కోటేశ్వరరావు తో కలిసి యంనంపేట్ చౌరస్తా నుండి శివారెడ్డి గూడా వరకు అంతర్జాతీయ మదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేసి ప్లకాట్స్ తో ర్యాలీ నిర్వహించారు.

### మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ:

తాము మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి అవుతానని, వీటి వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, తనతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియపరుస్తానని, డ్రగ్– రహిత సమాజం లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామినౌతానని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ, అనంతరం సీఐ సైదులు మాట్లాడుతూ యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కానీ కొంతమంది చెడుమార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని, మత్తుకు, గంజాయి కి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మదకద్రవ్యాల నిర్మూలన చేయాలంటే ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు.





తెలంగాణ కెరటం: నందిగాం మండల్ ప్రతినిధి: జూన్ 26 నందిగామ మండలం రంగపూర్ గ్రామంలో కోట మైసమ్మ దేవాలయ మొదటి వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి గారు మరియు రంగారెడ్డి జిల్లా %గ్రా% వైస్ చైర్మన్ ఈట గణేష్ గారు. గ్రామ భారస నాయకులు స్వాగతం పలికి,శాలువలతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ భారస నాయకులు,కార్యకర్తలు.

## అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న ,కాంగ్రెస్ నాయకులు బన్న లక్ష్మన్ దాస్




తెలంగాణ కెరటం, జూన్ 26, మందమర్రి: మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సామాజిక కార్యకర్త, స్వేరోస్ రాష్ట్ర నాయకులు,సింగరేణి ఉద్యోగి బన్న లక్ష్మన్ దాస్ మంగళవారం రాత్రి హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ(బి ఎస్ ఏ ) వారిచే అంబేద్కర్ జాతీయ అవార్డు ను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ జాతీయ అవార్డు పొందిన సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బన్న లక్ష్మన్ దాస్ పని చేసిన ప్రతి పని లో ఫలితం తీసుకురావడంలో నేర్పరి అని,ఏ సంస్థ లో చేసిన ప్రజల కు దగ్గరగా ఉంది కష్టపడి చేయగలరని, అంబేద్కర్ నేషనల్ అవార్డు తెలంగాణ నుండి తీసుకోవడం ఆనందించదగినదని అన్నారు. 2002 లో సా స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి మారుమూల ప్రాంతాల్లో విద్యా వ్యాప్తి,వైద్య ఆరోగ్య, పర్యావరణ అంశాలపై కృషి చేయడం గొప్పదని వారు అన్నారు. స్వేరోస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ ఐనాల సైదులు,సర్పంచ్ తిరుపతి గారితో కలసి "ఈచ్ వన్ టీచ్ టెన్" కార్యక్రమం మంచి ఫలితాలను అందించింది అలాగే మంచిర్యాల ఎన్టీఆర్ నగర్ లో విద్యార్థులు, పేరెంట్స్,ప్రిన్సిపాల్ రమణ కుమార్,జన్నారం ఇందన్ పల్లి లో జాడి మురళి తో కలసి జిల్లా కలెక్టర్ గా పని చేసిన అప్పటి అర్వి కర్ణన్,డీఈవో రమాకాంత్ రావ్, వయోజన విద్యా సంచాలకులు పూరుషోత్తం నాయక్ గారి సలహాలతో 100 శాతం అక్షరాస్యతను సాధించడం జరిగిందని, స్వేరో హరితహారం లక్షటి పేటలో డై . ఫ్రా అబ్దుల్ అజార్ తో కలసి మొక్కలను పెంచడం, చెట్లు ఉపయోగం కోసం అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ,సామాజిక అంశాలపై మొదటి నుండి పని చేయడం వల్ల నే అవార్డు వచ్చిందని అవార్డు గ్రహిత బన్న లక్ష్మన్ దాస్ అన్నారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు,కవి,గాయకులు,రచయిత,కాంగ్రెస్ నాయకులు దరువు ఎల్లన్న ,కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓయూ జేఏసీ కన్వీనర్ దుర్గం భాస్కర్,ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్, మాజీ ఎంపిటిసి బన్న స్వరూప కుటుంబ సభ్యులు,యోగ శిక్షకులు, బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కార్యదర్శి బాదే వెంకటేష్ పాల్గొన్నారు. సింగరేణి ఉద్యోగి కి అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా దరువు ఎల్లన్న,దుర్గం భాస్కర్, దాగం మల్లేష్ పలువురు అభినందనలు తెలియ చేశారు.



# మోడీ వర్సెస్ సంఘ్...



**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జాతీయ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. బీజేపీకి క్లీన్ మెజారిటీ రాకపోవడం, ప్రభుత్వ ఏర్పాటులో మిత్ర పక్షాలపై ఆధార పడటంతో అడుగడుగునా ప్రధాని మోదీకి సవాళ్ల ఎదురవుతున్నాయి. గతంలో మోదీని గ్లోబల్ లీడర్‌గా ప్రమోట్ చేసిన ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలే ఆయనకు ఇప్పుడు ఇబ్బందికరంగా మారుతున్నారన్న వార్తలు పెరుగుతున్నాయి. గతంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్న మోదీ, అమిత్ షా ఎన్డీఏ 3.0లో అలాంటి పరిస్థితి లేదు. ప్రభుత్వ నిర్ణయాలే కాదు.. పార్టీలో కూడా ప్రధాని మాట ఏకపక్షంగా జరిగే అవకాశం లేదు.ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డానే మోడీ తన కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకున్నారు. దీంతో.. బీజేపీ కొత్త సారథిని ఎన్నుకునే పనిలో పడింది. ఈ విషయంలోనే మోదీ, ఆర్ఎస్ఎస్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోందనే ప్రచారం ఢిల్లీ వర్గాల్లో నడుస్తోంది. మోదీ ఏకపక్ష నిర్ణయాలకు చెక్ పెట్టేలా, వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం అనే సంకేతాలను పంపేందుకు రాజ్‌నాథ్ సింగ్ లేదా శివరాజ్‌సింగ్ చౌహాన్ పేరును ఆర్ఎస్ఎస్ పరిశీలిస్తోంది. కానీ, మోదీ మాత్రం సునీల్ బన్సాలీ లేదా మహారాష్ట్రకు చెందిన వినోద్ తావ్డేకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని చూస్తున్నారు.ప్రభుత్వం, పార్టీలో ఏక పక్ష నిర్ణయాలు ఉండకుండా చేయాలంటే మోదీ కంటే సీనియర్లు అయిన రాజ్‌నాథ్ సింగ్ లేదా శివరాజ్‌సింగ్ చౌహాన్ ను అధ్యక్షునిగా నియమించాలని ఆర్ఎస్ఎస్ పట్టుబడుతోంది. అవసరమైతే వీరిద్దరూ మోదీ నిర్ణయాలను వ్యతిరేకించేంత బలం ఉన్న నాయకులు. పార్టీలో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకుంటారని ఆర్ఎస్ఎస్ ఆలోచన. అయితే, మోదీ, అమిత్ షా మాత్రం వీళ్లద్దరికి పార్టీ బాధ్యతలు ఇవ్వకూడదని ఆలోచిస్తున్నారు. మోదీకి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ అవుతారనే మొన్నటి ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లో బీజేపీ భారీ మెజార్టీతో గెలిచినా..ఆయనకు సీఎం పగ్గాలు ఇవ్వకుండా కొత్తవారిని తీసుకొచ్చారు. ఇక రాజ్‌నాథ్ సింగ్ గత పదేళ్లుగా కేంద్ర కేబినెట్‌లో ఉన్నప్పటికీ.. మోదీ, అమిత్ షా కంటే తక్కువ పోర్టు పోలియో ఉన్న శాఖలను ఇస్తున్నారు. ఇలా వీరిద్దరినీ మోదీ తొక్కి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, మొన్నటి ఎన్నికల్లో బీజేపీ గ్రాఫ్ ఘోరంగా పడిపోవడంతో ఆర్ఎస్ఎస్ రూపంలో మోదీకి ఎదురుగాలి కనిపిస్తోంది. జాతీయ అధ్యక్షుని విషయంలోనే కాకుండా తెలంగాణ పార్టీ బాధ్యతల విషయంలోనూ, మంత్రివర్గం ఏర్పాటులో కూడా ఆర్ఎస్ఎస్ దే పైచేయి కనిపిస్తోంది.నిజానికి తెలంగాణ నుంచి ఈటల రాజేందర్‌ను కేంద్ర కేబినెట్ లో తీసుకుంటారని అంతా భావించారు. అలా అనుకోవడానికి కూడా కారణం లేకపోలేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈటల రాజేందర్ ఒత్తిడితో బండి సంజయ్ ను పార్టీ బాధ్యతల నుంచి తప్పించారు. కాబట్టి.. కేంద్ర పెద్దల దగ్గర ఈటలకు పలకుబడి ఉందని.. అందుకే ఆయన్ని కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని చాలా మంది అనుకున్నారు. కానీ, ఎన్నికల ఫలితాలు అంచనాలను అందుకోలేకపోవడంతో.. ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ ను బండి సంజయ్‌కు మంత్రి పదవి వరించింది.ఇక.. ఈటల రాజేందర్‌కు పార్టీ పగ్గాలు అప్పగిస్తారని నిన్న, మొన్నటి వరకూ జోరుగా ప్రచారం జరిగినా.. ఇప్పుడు కౌంటర్ కామెంట్స్ కూడా వినిపిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ మనసులో రామ్ చందర్ రావు, మనోహర్ రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. 10 రోజుల క్రితం కూడా ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షం అంటే శత్రువు కాదని.. వారికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని అన్నారు. అంటే మోదీని ఉద్దేశించే ఈ కామెంట్స్ చేశారని క్లియర్ గా అర్థం అవుతోంది. దీంతో.. ప్రధాని మోదీకి ఆర్ఎస్ఎస్ అడ్డుపుల్లలు వేస్తుందని స్పష్టం అవుతుంది.

# ఆపరేషన్‌లో పోంగులేటి ప్రత్యేక ఆకర్షణ



**హైదరాబాద్ :** రాజకీయాల్లో ఆ మంత్రి కీలకంగా మారారు. ఎక్కడ ఏ జాయినింగ్ జరిగిన ఆ మంత్రి కనుసన్నల్లోనే అది పూర్తి అవుతుంది. జాయిన్ చేసుకునేది సీఎం అయినా దాని వెనుక ఉండేది మాత్రం ఖమ్మం జిల్లా మంత్రి పోంగులేటి అనే వార్త జోరుగా ప్రచారం జరుగుతోంది. అవును ఈ ప్రచారానికి రోజు రోజుకు బలం చేకూరుతూనే ఉంది. ఎందుకంటే ఆ మంత్రి ఇంఫ్లూయిన్స్ ఆ రేంజ్?లో ఉంది. ఆయన లేకుండా ఒక్క జాయినింగ్ కూడా జరగడం లేదంటే మంత్రి ఏంత పవర్ ఫుల్ అనేది అర్థం చేసుకోవచ్చు.ఇక ఈ మధ్య తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ అపరేషన్ ఆకర్ష్ ప్రారంభించింది. దీని కోసం జాగ్రత్తగా ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్?లోకి లాగుతున్నారు. ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకిదిగి కండువాలు కూడా కప్పేస్తున్నారు. కానీ ఈ చేరికల వెనుక అపరేషన్ చేస్తున్నది మాత్రం మంత్రి పోంగులేటి అనే టాక్ ఇప్పుడు పార్టీలో, ప్రభుత్వంలో జోరుగా నడుస్తుంది. దీనికి బలం చేకూరుస్తూనే తాజాగా మాజీ స్పీకర్ పోచారం జాయినింగ్?లో కూడా పోంగులేటి కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. సిఎంతో పాటుగా పోచారం ఇంటికి వెళ్లిన పోంగులేటి.. కండువా కప్పి జాయిన్ చేసుకునే వరకు ఎవరికీ అనుమానం రాలేదు. ఆయన చేరికతో బిఆర్ఎస్ షాక్?కు గురైంది. ఆ షాక్?లో నుండి తేరుకోక ముందే ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్?ను రాత్రి 10 గంటల సమయంలో పోంగులేటి సీఎం ఇంటికి తీసుకెళ్లి కాంగ్రెస్ కండువా కప్పించారు.బిఆర్ఎస్?కు అత్యంత విధేయుడు అయిన సంజయ్ అపరేషన్?ను అసలు పార్టీలో ఎవరికీ డౌట్ రాకుండా ఫినిష్ చేసారు పోంగులేటి. ఇక ఈ రెండు సంఘటనలు ఇప్పుడు స్టేట్ పాలిటిక్స్?లో హట్ టాఫిక్?గా మారాయి. పోంగులేటి సంజయ్ వ్యవహారంలో జీవన్ రెడ్డి హర్ట్ అయినా కూడ లైట్ తీసుకోని మరి సంజయ్?ని తన చాంబర్?లోకి పిలిపించుకోని సపోర్ట్ చేశారట మంత్రి పోంగులేటి. ఇక ఇప్పటికే బిఆర్ఎస్ నుండి జాయిన్ అవ్వాలి అనుకున్న పలువురు ఎమ్మెల్యేలు కూడా వయా పోంగులేటి నుండి పోవడమే బెటర్ అని ఫీల్ అవుతున్నారట. జిల్లాలో ఎవరు ఫీల్ అయినా యూ డోంట్ కేర్ ఐ విల్ దేర్ అంటున్నారట మంత్రి పోంగులేటి. దీంతో అధికార పార్టీ తీర్థం పుచ్చుకుందాం అనుకుంటున్న ఎమ్మెల్యేలకు ఆశాదీపం అవుతున్నారట ఆయన.ఇక ఇప్పుడు జాయినింగ్ ఏదైనా వయా పోంగులేటి అయితేనే బెటర్ అనుకుంటున్నారట పక్కపార్టీ ఎమ్మెల్యేలు. ఇదిలా ఉంటే జిల్లాలలో పొంగులేటిపై కోపంగా ఉన్నారట సీనియర్ మంత్రులు, నేతలు. తమతో సంప్రదింపులు జరపకుండా.. చర్చించకుండా ఎలా జాయిన్ చేసుకుంటారు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట. ప్రస్తుతం ఇదే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

## వారంలో కొత్త బాస్?

-మొదటిపేజీ తరువాయి

కొత్త ప్రెసిడెంట్ పోస్టు కోసం ఎవరికి వారుగా పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నియామకంపై ఒక్కొక్కరు ఒక్కో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. పార్టీలో సీనియర్లకు ఇవ్వాలని కొందరు అంటుంటే.. ఇంకొందరు దమ్మున్న నేతల అవసరం అనివార్యమని చెబుతున్నారు. ఈ తరుణం లో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉన్నపళంగా హస్తినకు బయలుదేరడం చర్చనీయాంశమైంది. ఆయన బీజేపీ అగ్రనేతలతో భేటీ అయిన ట్లు తెలుస్తోంది. అయితే ఆయన ఎలాంటి అంశాలు పెద్దలకు వివరిస్తారనేది ఆసక్తికరంగా మారింది. హైకమాండ్ సైతం ఈ అంశానికి వీలైనంత త్వరగా చెక్ పెట్టాలని భావిస్తున్నట్లు సమాచారం. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే వారంలో కొత్త ప్రెసిడెంట్ ఎవరనేది తేలనుంది. మరి హైకమాండ్ వారంలో కొత్త సారథిని ప్రకటిస్తుందా? లేక ఇంకా సస్పెన్స్‌లోనే ఉంచుతుందా? అనేది చూడాలి.

## మాజీ మంత్రి పోచారం, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌లపై స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

**ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఈ-మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు**

**పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఫిర్యాదు**

మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్‌కు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఆయన ఈ-మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా వారిపై ఫిర్యాదు చేశారు. వారు గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి... ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో, పార్టీ మారిన ఆ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన సభ సెక్రటరీకి ఆయన ఫిర్యాదు చేశారు.

# రోడ్ల అభివృద్ధికి నిధుల విడుదల చేయండి

-మొదటిపేజీ తరువాయి



సుదీర్ఘంగా నితిన్ గడ్కరీతో చర్చించామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టే అంశంపై చర్చించామన్నారు. విజయవాడ రోడ్డును ఆరు లైన్లుగా మారుస్తామని ప్రకటించారు. హైదరాబాద్ కల్వకుర్తి రోడ్డుపై చర్చించామన్నారు. వారం రోజుల్లో అన్ని శాఖలతో కలిపి మరో సమావేశం పెడతామని తెలిపారు. అన్ని శాఖల నుంచి ఒకేసారి క్లియరెన్స్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ తదితరులు పాల్గొన్నారు. కేంద్రమంత్రితో రాష్ట్ర రహదారులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో జాతీయ రహదారులు, ఫ్లైఓవర్ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులపై గడ్కరీతో చర్చించారని తెలుస్తోంది. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్ల అభివృద్ధితో పాటు అంతర్జాతీయ సంస్థల నుంచి రావాల్సిన నిధుల గురించి చర్చించారు.

## కేసీఆర్ కేసులు ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యం...

**అలా అయితే మా కేసులూ ఎత్తివేయాలి: కోదండరాం**

**బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని కేంద్రానికి కోదండరాం విజ్ఞప్తి**

**మేడిగడ్డ డిజైన్ ఒకటైతే... నిర్మాణం మరోరకంగా చేశారని ఆరోపణ**

**విచారణ కమిటీని రద్దు చేయించి వాస్తవాలు బయటకు రాకుండా చేస్తున్నారని విమర్శ**

**కేసులు ఎత్తివేయాలని కేసీఆర్ కోరడం బాధ్యతారాహిత్యమే..**



**హైదరాబాద్:** మాజీ సీఎం కేసీఆర్‌పై టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం షాకింగ్ కామెంట్స్ చేశారు. తనపైన ఉన్న కేసులు ఎత్తివేయాలని కేసీఆర్ కోరడం బాధ్యతారాహిత్యమేనని అన్నారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే.. నిర్మాణం మరొక రకంగా చేయడంతో కుంగిపోయిందని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణ మెటీరియల్ సక్రమంగా లేదు, నిర్వహణ కూడా లేదని డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారని గుర్తుచేశారు. ఈరోజు(బుధవారం) తన కార్యాలయంలో కోదండరాం మీడియాతో మాట్లాడారు. తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్‌ను కోరామన్నారు. ఇంజనీర్ సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్టు అవినీతి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని హెచ్చరించారు. కమిషన్ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీలో బీఆర్ఎస్ కోరిందని చెప్పారు. విచారణ కమిటీని రద్దు చేయించి.. వాస్తవాలు బయటకు రాకుండా ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బొగ్గు గనులను వేలం వేయడమంటే ప్రైవేటీకరణకు దారి తీయడమేనని చెప్పారు.

## వికటిస్తున్న ఆపరేషన్ ఆకర్ష్

-మొదటిపేజీ తరువాయి

తనకు తెలియకుండా ఆయనను పార్టీలో చేర్చుకోవడం ఏమిటని తాటిపర్తి జీవన్ రెడ్డి ఫీలయ్యారు. నిజానికి ఆయన లాంటి సీనియర్ ఉన్న నియోజకవర్గంలో ఎవరినైనా చేర్చుకునేటప్పుడు రాష్ట్ర పార్టీ నాయకత్వం ముందుగా ఆయనకు సమాచారం ఇవ్వాలి. కానీ ఆయనకు కనీస సమాచారం లేకుండా.. మీడియాలో వచ్చిన తర్వాతే ఆయన తెలుసుకోవాల్సి వచ్చింది. సహజంగానే ఇది ఆయనను అవమానించినట్లు అవుతుంది. అందుకే బహిరంగంగా అసంతృప్తిని తెలిపారు. ఇక తనకు రాజకీయం వద్దని వ్యవసాయం చేసుకుంటానని చెబుతున్నారు. నిజానికి జీవన్ రెడ్డి రేవంత్ రెడ్డికి మద్దతు దారు. పీసీసీ చీఫ్ ఎంపిక సమయంలో సీనియర్ల అభిప్రాయాలను తెలుసుకోవడానికి వచ్చిన కాంగ్రెస్ హైకమాండ్ ప్రతినిధి బృందానికి చాలా మంది రేవంత్ పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినా జీవన్ రెడ్డి మత్రం మద్దతుగా మాట్లాడారు. రేవంత్ కు పీసీసీ చీఫ్ ఇస్తే పార్టీ బలపడుతుందని చెప్పారు. తన సీనియార్టీని గుర్తించి ఓడిపోయినప్పటికీ ఎమ్మెల్సీగా ఉన్న తనకు మంత్రి పదవి ఇస్తారని ఆయన అనుకున్నారు. ఎంపీగా పోటీ చేయమన్నా చేశారు. అయితే ఇప్పుడు హటాత్తుగా తన నియోజకవర్గంలోనే తనకు ఎర్త్ పెట్టడంతో ఆయన అవమానానికి గురయ్యానని ఫీలవుతున్నారు.ఈ ఒక్క చేరికల విషయంలోనే కాదు.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరే ప్రతి ఒక్క ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఇదే పరిస్థితి ఉంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కూడా పలువురు బీఆర్ఎస్ నేతల్ని చేర్చుకుని టిక్కెట్లు ఇచ్చారు. వారిలో ఎక్కువ మంది పరాజయం పాలయ్యారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరేవారంతా.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ప్రయత్నించిన వారే. ఇప్పుడు వారిని చేర్చుకుని కాంగ్రె?స గెలుపు కోసం పని చేసిన వారిని తక్కువ చేయడం ఎందుకన్న చర్చ కాంగ్రెస్ లో జరుగుతోంది. అయితే రేవంత్ రెడ్డి మాత్రం దూకుడుగా ఆపరేషన్ ఆకర్ష్ నిర్వహిస్తు?న్నారు.

## నిమ్జ్ వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**3 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు**

**వైద్యా, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**సంగారెడ్డి:** నిమ్జ్ వల్ల ఈ ప్రాంతంలో 3 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని వైద్యా, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. నిమ్జ్ అనేది ఒక అద్భుతమైన ఆలోచన అని చెప్పారు. ఆనాడు 2018లో మల్లన్నసాగర్ భూ నిర్వాసితుల కోసం 123 జీవో రద్దు చేయాలని ఆసైన్డ్ భూములు పట్టా భూములకు సమానంగా పరిహారం ఇవ్వాలని పోరాటం చేశామని గుర్తుచేశారు. ఈరోజు ( బుధవారం) ఝరాసంఘం మండల కేంద్రంలోని ఎల్గోయి, ముంగి గ్రామాలకు చెందిన 500 వందల ఎకరాల నిమ్జ్ భూ నిర్వాసితులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర్, ఎమ్మెల్యే మాణిక్ రావు, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ... నిమ్జ్‌లో మిగిలిన 900 మంది రైతులకు 2013 చట్టప్రకారం పరిహారం చెల్లించటానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

నిమ్జ్ రావడంతో జహీరాబాద్ నియోజకవర్గ చుట్టుపక్కల గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఉద్ఘాటించారు. ఈ ప్రాజెక్ట్ వ్యయం రూ. 50 వేల కోట్ల వరకు పెరుగుతుందని తెలిపారు. రైతు రుణ మాఫీలో భాగంగా 31 వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోతుందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చబోతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు

## సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు..




**హైదరాబాద్ :** తెలంగాణలోని అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో జూనియర్ డాక్టర్లు సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వంతో జూనియర్ డాక్టర్లు జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు జూడాలు ప్రకటించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హామీతో సమ్మె విరమించినట్లు జూడాలు పేర్కొన్నారు. జూడాలు విధించిన 8 డిమాండ్లలో ఆరింటికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

**ఆరు డిమాండ్లు ఇవే..**

గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెలా స్టైఫండ్ చెల్లించేలా చర్యలు ఉస్మానియా, గాంధీ మెడికల్ కాలేజీల్లో కొత్త హాస్టల్ బిల్డింగ్‌ల నిర్మాణానికి నిదుల కేటాయింపు కాకతీయ మెడికల్ కాలేజీలో సీసీ రోడ్ల పునరుద్ధరణకు నిధుల కేటాయింపు సూపర్‌స్పెషాలిటీ ఆర్డర్‌కు వీలైనంత త్వరగా సవరణ కొత్త మెడికల్ కాలేజీలకు బస్సుల సదుపాయం ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎస్పీఎఫ్‌తో డాక్టర్లకు రక్షణ ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీలకు నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం బుధవారం మధ్యాహ్నం జీవో జారీ చేసిన సంగతి తెలిసిందే. ఉస్మానియా, గాంధీ మెడికల్ కాలేజీల్లో జూనియర్ వైద్యుల వసతి గృహాల నిర్మాణానికి, కాకతీయ మెడికల్ కాలేజీలో రహదారుల పునరుద్ధరణకు నిధులు కేటాయిస్తూ జీవో విడుదలైంది. ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీలకు రూ. 204.85 కోట్లు కేటాయించారు. ఉస్మానియా వసతి భవనాలు, రోడ్లకు రూ. 121.90 కోట్లు, గాంధీ ఆస్పత్రికి రూ. 79.50 కోట్లు, కాకతీయ మెడికల్ కాలేజీలో సీసీ రోడ్లకు రూ. 2.75 కోట్లు కేటాయించారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సోనియాగాంధీ ఫోన్

-మొదటిపేజీ తరువాయి

చేశారట. వెంటనే ఢిల్లీకి రావాల్సిందిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఏఐసీసీ నుంచి పిలుపు వచ్చింది. జీవన్ రెడ్డిని ఢిల్లీకి తీసుకురావాల్సిందిగా విప్ అడ్లూరి లక్ష్మణ్‌ను కాంగ్రెస్ పెద్దలు ఆదేశించారు. ఈ నేపథ్యంలో కాసేపట్లో జీవన్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నట్లు తెలిసింది. విప్ అడ్లూరి లక్ష్మణ్ కూడా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితోపాటు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఇక అంతకుముందు కాంగ్రెస్ వైఖరిపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కంటతడి పెట్టుకున్నారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో ఎమ్మెల్యే పార్టీ మారితే సభ్యత్వం రద్దు చేస్తామని పెట్టారని, ఇప్పుడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీలో ఎలా చేర్చుకుంటారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమోషనల్ అయ్యారు. ఇన్నేండ్లు ఎవరి మీద కొట్లాడానో వారినే నాకు మాట కూడా చెప్పకుండా చేర్చుకున్నారని అన్నారు. తన భవిష్యత్తును కాలమే నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net